తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
23 ఆగస్టు 2025
పేజీలు : 08

# అభివృద్ధి పనులను చేసేందుకే పనుల జాతర

- పనుల జాతర కార్యక్రమం 2025-చిన్నబోయినపల్లిలో ఘనంగా ప్రారంభం
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఏటూరునాగారం, ఆగస్టు 22(జనంసాక్షి) :** వివిధ రకాల అభివృద్ధి పనులను చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పనుల జాతర కార్యక్రమమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీలో పనుల జాతర ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకానికి (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) సంబంధించి మొత్తం 266 పనులు చేపట్టబడి ఉన్నాయని, వాటిని గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి కార్మికుడు రోజుకు రూ 307 లబ్ధి పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీలో రైతులకు క్యాటిల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన, ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి సంరక్షణ కార్యక్రమాల ను ప్రారంభించారు. అదేవిధంగా, వ్యక్తిగత పనుల కింద పౌల్ట్రీ షెడ్లు, నాడెపు కంపోస్ట్ పిట్లు, అజోల్ల పెంపకం, ల్యాండ్ డెవలప్మెంట్, హార్టికల్చర్ ప్లాంటేషన్, టాయిలెట్ నిర్మాణాలు మొదలైన కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ప్రతి కుటుంబానికి చెందిన సభ్యులు జాబ్ కార్డు వినియోగించుకొని ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. కొత్తగా ఎవరికైనా పనులు కావలసిన సందర్భంలో, సంబంధిత అధికారులు అవసరమైన సహాయం అందిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో అత్యుత్తమంగా పని చేసిన కార్మికులు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకానికి సేవలందించిన వారు, పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న దివ్యాంగులకు కలెక్టర్ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ, ఏపిఓ, స్థానిక ప్రజాప్రతి నిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంతోనే ఉపాధి పనుల జాతర

- కూలీలకు వరం ఉపాధి పనులు...
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి..

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 22 (జనం సాక్షి):** ఉపాధి హామీ పనులతో గ్రామీణ ప్రాంతాల్లో అన్ని వర్గాలకు ఉపాధి కల్పించి అభివృద్ధిలో భాగస్వాములు చేయాలనే సంకల్పంతో ఉపాధి పనులు ప్రారంభిస్తున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం చాపలబండ గ్రామంలో ఉపాధి పనుల జాతర కార్యక్రమంలో ఉపాధి పనులతో చేపట్టిన పశువుల కొట్టమును ఎమ్మెల్యే దొంతి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కూలీలకు ఉపాధి పనులు వరము లాంటిదని ఆయన అన్నారు వ్యవసాయ అనుబంధ రంగాలకు ఉపాధి కల్పించడానికి రైతులకు చేదోడుగా కూలి పనులతో అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం 20 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి అన్నదాతలకు అండగా నిలుస్తుంది అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో 100 రోజుల పని కల్పించాలని ఉద్దేశంతో 20 ఏళ్ల క్రితం నాటి పాలక ప్రభుత్వం కూలీలను దృష్టిలో పెట్టుకొని పథకాన్ని ప్రారంభించిందని అన్నారు ఉపాధి పనుల్లో భాగంగా పశువుల కొట్టాలు మేకల షెడ్లు వ్యవసాయ బావుల నిర్మాణం చెక్ డ్యాములు పండ్లతోటలు పూల తోటలు వర్మీ కంపోస్ట్ గుంతలు పాఠశాల మరుగుదొడ్లు వంటి కార్యక్రమాలను చేపట్టి రైతులకు ఉపాధి కూలీలకు మిగతా 14లో..

## ప్రభుత్వం మెడలు వంచి డిమాండ్లు సాధిస్తాం

- జీవో 49 అమలు తో 3.75 లక్షల ఎకరాలకు నష్టం
- ఎమ్మెల్యే దీక్ష విరమింపజేసిన బిజెపి ఎమ్మెల్యేలు




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 22 (జనం సాక్షి) :** ప్రభుత్వం మెడలు వంచి రైతుల డిమాండ్లు సాధిస్తామని బిజెపి ఎమ్మెల్యేలు తెలిపారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ లెజిస్లేటివ్ పార్టీ శాసనసభక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, అదిలాబాద్, కామారెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యేలు పాయల శంకర్, కే.వెంకట రమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డిలు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు గత 5 రోజులుగా జీవో నెంబర్ 49 రద్దు చేయాలని, పోడు భూముల సమస్య పరిష్కరించాలని కోరుతూ ఆమర దీక్ష చేస్తుండగా వారు ఎమ్మెల్యే దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం, కేంద్ర నాయకత్వం పూర్తిగా ఎమ్మెల్యే హరీష్ బాబు చేస్తున్న దీక్షకు పూర్తి మద్దతు, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గత ఐదు రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. ప్రజల కోసం ఎమ్మెల్యే బ్రతకాలి కావున, దీక్ష విరమించాలని కోరారు. ప్రభుత్వంపై అసెంబ్లీలో, బయట రాష్ట్రవ్యాప్తంగ పోడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమిస్తున్నట్లు వివరించారు. అలాగే ప్రభుత్వం ఏకపక్షంగా జీవో 49 ని మే 30 తేదీన అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. కానీ జిల్లాలో గిరిజనులు, గిరిజన ఇతర ప్రజల నుంచి, బిజెపి నాయకుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో తాత్కాలికంగా జీవోను అమలు చేయకుండా ఉపసంహరించుకుంది. కానీ పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించలేదని అన్నారు. స్థానిక సంస్థలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మిగతా 14లో..

## అది కర్మయోగి పథకంపై అవగాహన సదస్సులు నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు21 (జనంసాక్షి) :** జిల్లాలో గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఆది కర్మయోగి అభియాన్ కింద ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ వెల్లడించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆది కర్మయోగి అభియాన్ పథకం అమలుపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన జనాభాకు విద్య, వైద్యం, మౌలిక ఆర్థిక సదుపాయాలు అందించడంతో పాటు, గ్రామ స్థాయిలో పాలనను బలోపేతం చేయడం అభియాన్ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా గిరిజనులు వెనుకబడి ఉన్న పరిస్థితుల్లో వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రతీ ప్రభుత్వ పథకం ప్రతి అర్హుడి వరకు చేరేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాల ద్వారా చైతన్యం తీసుకురావాలన్నారు. 18 లైన్ విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఇప్పటికే నిర్మల్ జిల్లాకు చెందిన 7 మంది మాస్టర్ ట్రైనర్లు హైదరాబాద్‌లో ప్రత్యేక శిక్షణ పొందినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి పి.రామారావ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా మత్స్యశాఖ అధికారి జి. రాజ నర్సయ్య, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, పశుసంవర్ధక శాఖ అధికారి రాజేశ్వర్, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి సందీప్, వైద్య శాఖ అధికారులు సౌమ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు



**సారంగాపూర్,ఆగస్టు22(జనంసాక్షి):** ఉమ్మడి నిర్మల్ జిల్లా వ్యాప్తంగా బంజారాలు తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది ఈ తీజ్ పండుగ.. ఈ పండుగను శుక్రవారం సారంగాపూర్ మండలంలోని స్వర్ణ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు తీజ్ పండుగను ఘనంగా జరిపారు. తీజ్ అనగా గోదుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణమాసములో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. రాఖీ పౌర్ణమినీ పురస్కరించుకొని ఈ పండుగను ప్రారంభించి కృష్ణాష్టమి తర్వాత ఈ తీజ్ పండుగను ముగిస్తారు. తీజ్ విశిష్టతను ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ అనూష, పాఠశాల వార్డెన్ రాథోడ్ మాంగిలాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీల పనుల జాతర



**సారంగాపూర్,ఆగస్టు22 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా, సారంగాపూర్ మండలం, ఆడెల్లి గ్రామం, శ్రీ మహా పోచమ్మ దేవస్థానం ఆవరణలో, "పనుల జాతర" సందర్భముగా ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు, ఉపాధి హామీ కూలి జంగం పోసవ్వ కు, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ మురళి లకు ఆలయ చైర్మెన్ సింగం భోజగౌడ్ , మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ప్రభాకర్ గౌడ్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కొత్తూరు శ్రీనివాస్, సీనియర్ మెట్టు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నెరడిగొండ ఆగస్టు22 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పనుల జాతరలో భాగంగా శుక్రవారం రోజున మండలంలోని ఇస్పూర్ గ్రామంలో నిర్వహించిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి,క్యాటిల్ షెడ్ నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు గ్రామస్తులు సన్మానించారు. అనంతరం ఉపాధి హామీ కార్మికులు 100 రోజుల పని పూర్తి చేసుకున్న వారికి ఎమ్మెల్యే సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి వాంకిడి గ్రామ పంచాయతీ పరిధిలో ఉండేదని దీనిని కేసీఆర్ ప్రత్యేక గ్రామ పంచాయతీగా చేశారని అన్నారు.పనుల జాతరలో పాత పనుల ప్రారంభోత్సవాలే ఉన్నాయని కొత్త పనులు మంజూరు చేసి కార్యక్రమం చేపడితే బాగుండేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు పంచాయతీ రాజ్ ఈఈ, ఆడిషినల్ పీడీ డీఈ ఏఈ ఎంపిడిఓ తహశీల్దార్ ఎంపీఓ ఈజీఎస్ ఎపిఓ నాయకులు మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ శివారెడ్డి మాజీ సర్పంచ్ జాదవ్ రమేష్ నానక్ సింగ్ రవీందర్ రెడ్డి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా తీజ్ ఫెస్టివల్

- భవిష్యత్ తరాలకు తీజ్ పండుగ ప్రాముఖ్యతను తెలిపాల్సిన బాధ్యత విద్యార్థిపై ఉంది నర్సంపేట సీఐ రఘుపతి రెడ్డి

**నర్సంపేట ఆగస్టు 22 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణం లోని ఎస్సా ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో లంబాడా గిరిజనులు శ్రావణ మాసంలో జరుపుకొనే ముఖ్యమైన పండగ తీజ్ ఈ బండుగను తొమ్మిది రోజుల పాటు యువతి యువకులు ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయ నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిదులు గా నర్సంపేట సీఐ రఘుపతి రెడ్డి, అమ్మ హాస్పిటల్ డాక్టర్ హిమబిందు లు పాల్గొని మాట్లాడుతూ లంబాడా గిరిజన విద్యార్థులకు తీజ్ శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్ తరాలకు తీజ్ పండుగ ప్రాముఖ్యతను తెలిపాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉన్నదన్నారు, బంజారా సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అమ్మ హాస్పిటల్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ కళాశాలలో బంజారాల పండగలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు కళాశాల కరస్పాండెంట్ కొయ్యడి సనత్ కుమార్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఈ పండుగను నిర్వహించుకోవడం జరుగుతుందని దీనివలన విద్యార్థుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుందని ఈ పండుగను చదువుకునే విద్యార్థులు మంచిగా రావాలని, తల్లిదండ్రుల పాడిపంటలు మంచిగా పండి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఈ పండుగ నిర్వహించుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని డీజే సౌండ్స్‌తో విద్యార్థుల నృత్యాలతో



భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ కొయ్యడి శిరీష, డైరెక్టర్ కొయ్యడి సరళ, వైస్ ప్రిన్సిపల్ అజ్మీరా సూరయ్య, ఏవో లైన్ ప్రవీణ్, లెక్చరర్స్ పాలడుగుల సంతోష్, గుగులోతు హరి భూషణ్, నూనావత్ రమేష్ నాయక్, భూక్య వెంకన్న నాయక్, దొంతర బోయిన నగేష్, శాతరాసి కుమార్, జాటోతు సునీత వరంగంటి శ్వేత, వరంగంటి సందీప్, ధూపటి రేణుక, గుగులోతు రాజు నాయక్, సిహెచ్ విజయ్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు23, సిపిఎస్ ఉద్యోగులకు చీకటి రోజు-పీఆర్టియు టీజీ

**నెరడిగొండ ఆగస్టు22 (జనంసాక్షి):** జీఓ నెంబర్ 28ని తీసుకోరావంతో ఉద్యోగ ఉపాధ్యాయుల ఆశలను ఆడియాశలుగా చేస్తుందని పీఆర్టియు టీజీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్ సింగ్ నర్రాల నవీన్ యాదవ్ లు పేర్కొన్నారు.శుక్రవారం రోజున పీఆర్టియు టీజీ జిల్లా శాఖ సమావేశం నిర్వహించారు.2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలు అన్ని నెరవేరుతాయని ఎన్నో కలలు గన్నాం.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 20 రోజుల లోనే ఉద్యోగ ఉపాధ్యాయుల ఆశలను అడియాశలు చేస్తూ ఒక చీకటి జీవో నం.28ని తీసుకొని రావడం జరిగింది. ఈ జీవో ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న విధంగానే 01.09.2004 తర్వాత ఉద్యోగంలో చేరిన ఉద్యోగ ఉపాధ్యాయులకు సిపిఎస్ నే వర్తింపజేయాలని నిర్ణయం తీసుకోవడం అత్యంత దుర్మార్గకరమని, జీవో 28



కు నిరసనగా తేది 24/8/2025న ఇందిరా పార్కు వద్ద ప్రభుత్వానికి వివరణ దినం కార్యక్రమం పీఆర్టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. కావున సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్ సింగ్ నర్రా నవీన్ యాదవ్ రాష్ట అసోసియేట్ అధ్యక్షులు విఠల్ గౌడ్ కనక అభిమాన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ మోహన్ సింగ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు దాసరి బాబన్న జిల్లా ఆర్థిక కార్యదర్శి ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### రూరల్ సీఐ కృష్ణ



**సారంగాపూర్, ఆగస్టు 22 (జనంసాక్షి):** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులతో జాం గ్రామంలో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం లో నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ మాట్లాడుతూ,ముఖ్యంగా.ప్రతి గణేష్ మండపాల నిర్వహకులు మొదట ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకొని పోలిస్ వారికి సమాచారం అందించాలన్నారు.శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని,మండపాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,మండపాల వద్ద అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టమ్స్ వాడరాదని, మరియు నిమర్జనం వేళ డీజేల వినియోగాన్ని నిషేదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్, కానిస్టేబుల్స్ రవి, ప్రణీత్ రెడ్డి గణేష్ మండప నిర్వహకులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి నుండీ జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక



**భూపాలపల్లి, ఆగస్టు 22 (జనంసాక్షి):** జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు జయశంకర్ జిల్లా విద్యార్థులు ఎంపిక కిక్ బాక్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్ భూపాలపల్లి ఈనెల 27 నుండి 31 తేదీలలో చెన్నైలో జరిగే జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కిక్ బాక్సింగ్ విద్యార్థులు ఎంపికైనట్లు సీనియర్ మాస్టర్, కిక్ బాక్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్ ( కరాటే ) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భముగా మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ..గత జులై నెలలో మహబూబ్ నగర్‌లో జరిగిన రాష్ట స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో జిల్లా కిక్ బాక్సర్స్ ఎం విధ్వన్, బి లవణ్ కుమార్, కె కౌశిక్, బి ఆరాధ్య, టి హరిణి, ఎం విధిష దేవి, ఎస్ సంజన శ్రీ, కె హరిణి ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు 7 నుండి 12 వయసు చిల్డ్రన్స్, ఎంగెస్ట్ కేటగిరిలో పాయింట్ ఫైటింగ్, లైట్ కాంటాక్ట్ ఫైటింగ్, మ్యూజికల్ ఫార్మ్స్, హాడ్ స్టైల్, క్రియేటివ్ ఫామ్, క్రియేటివ్ వెపన్ విభాగాలలో పోటీలో పాల్గొంటారని ఈ సందర్భముగా మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు.

# అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

• టేకుమట్ల బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజ్ గౌడ్

టేకుమట్ల ఆగస్టు 22 (జనంసాక్షి): బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం శోచనీయమని, బిజెపి నాయకుల అక్రమ అరెస్టులతో భయపడేది లేదని బిజెపి టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజ్ గౌడ్ అన్నారు. శుక్రవారం సేవ్ హైదరాబాద్..చలో సచివాలయం కార్యక్రమం సందర్భంగా టేకుమట్ల మండలంలోని బిజెపి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడాతు. రాష్ట్రంలో కొన్ని వర్గాల వారు మార్వాడీ గో బ్యాక్ అనే కృత్రిమ ఉద్యమంతో తెలంగాణలో అశాంతికి తెరలేపుతూ..దుశ్చర్యలకు పాల్పడుతున్న వర్గాలను వదిలిపెట్టి..బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవకు ప్రాంతీయతత్వం అంటగట్టి, బతుకుదెరువు కోసం రాష్ట్రానికి వచ్చి, ఇక్కడి సమాజంతో కలిసిమెలిసి జీవిస్తున్న మార్వాడీలపై కొన్ని వర్గాలు ముఖ్యంగా హిందూ వ్యతిరేక భావాజాలం కలిగిన శక్తులు , కమ్యూనిస్టు భావాజాలం కలిగిన వారు, ప్రాంతీయతత్వం లేకపోతే పబ్బం గడవని బిఆర్ఎస్ లాంటి ప్రాంతీయ పార్టీలు దేశాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. పది రోజుల క్రితం హైద్రాబాదులో మహబూబ్ నగర్ కు చెందిన కట్టెల వ్యాపారి మూలంగా తమ వ్యాపారం సరిగా జరగట్లేదని నలుగురు ముస్లింలు ఆ మహబూబ్ నగర్‌కు చెందిన వ్యక్తిని హత్య చేశారన్నారు. ఆ హత్యను కప్పిపుచ్చుకోవడానికి మార్వాడీ గో బ్యాక్ అనే కృత్రిమ ఉద్యమానికి శ్రీకారం చుడుతున్న ఈ హిందూ ద్రోహులు " ముస్లిం గో బ్యాక్" అంటూ ఉద్యమాన్ని ఎందుకు చేయట్లేదని నాగరాజ్ గౌడ్ ప్రశ్నించారు. ఈ



హిందూ ద్రోహులు, ప్రాంతీయ వాదులు ఎప్పుడు కూడా " రోహింగ్యా గో బ్యాక్ " " బంగ్లాదేశీ గో బ్యాక్ " అంటూ ఉద్యమాలు ఎందుకు చేయట్లేదని నిలదీశారు. దేశభక్తులైన మార్వాడీలను గోబ్యాక్ అంటున్నారంటే వాళ్ల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. దేశం అందరిదని, ఎవరైనా ఎక్కడైనా జీవనం కొనసాగించవచ్చున్నారు.వ్యాపారాలు పెట్టుకో వచ్చని, బతుకుదెరువు చూసుకోవచ్చని, అది రాజ్యాంగం కల్పించిన హక్కని, టేకుమట్ల మండలంలో బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడి ప్రజలతో కలిసిమెలిసి జీవనం కొనసాగిస్తున్న వారికి బిజెపి పార్టీ అండగా ఉంటుందని హామీనిచ్చారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ తో పాటు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గాజుల అజయ్, మండల నాయకులు చిలుక ప్రణీత్, దానవేణి చిన్న కుమార్‌న్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో పడకేసిన అభివృద్ధి

• సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

బచ్చన్నపేట జూలై 22 (జనంసాక్షి): బచ్చన్నపేట మండలంలో ప్రత్యేక అధికారుల పాలనలో అభివృద్ధి కుంటుపడిందని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి అన్నారు శుక్రవారం పార్టీ కార్యాలయంలో బండ కింది బాల నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్యం లోపించి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ పారిశుధ్యం లోపించి సరిగా సిసి రోడ్లు బాగులేక పల్లెల్లో వెళ్లే రోడ్లు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించు కోకపోవడం దారుణం అని అన్నారు. గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాలలోఅనేక సమస్యల మీద సర్వే నిర్వహించడం నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామాలలో రైతులకు యూరియా కొరతతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు



లేని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్.మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ , మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి బైరగొని బలరాములు. అన్నెబోయిన రాజు. గొల్లకొండ ఈదమ్మ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను చేసేందుకే పనుల జాతర

• లక్ష్మీదేవిపేటలో పనుల జాతర కార్యక్రమం ప్రారంభం

• ఎంపీడీవో మూడు రాజు, ఏపీవో మాలోత్ రాజు



ములుగు/వెంకటాపూర్,ఆగస్టు22(జనంసాక్షి): వివిధ రకాల అభివృద్ధి పనులను చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పనుల జాతర కార్యక్రమమని వెంకటాపూర్ ఎంపీడీవో మూడు రాజు ,ఏపీవో మాలోతు రాజులు ఘనంగా ప్రారంభించారు.శుక్రవారం వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట నర్సింగాపూర్ లక్ష్మీపురం గ్రామపంచాయతీలో పనుల జాతరను ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు తో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో, ఏపీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి సంబంధించి మొత్తం పనులు చేపట్టబడి ఉన్నాయని, వాటిని గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి కార్మికుడు రోజుకు రూ.307 లబ్ధి పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా



గ్రామపంచాయతీలో రైతులకు క్యాటిల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన, ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి సంరక్షణ కార్యక్రమాల ను ప్రారంభించారు. అదేవిధంగా,వ్యక్తిగత పనుల కింద పౌల్ట్రీ షెడ్లు,నాడెపు కంపోస్ట్ పిట్లు, అజోల్ల పెంపకం,ల్యాండ్ డెవలప్మెంట్, హార్టికల్చర్ ప్లాంటేషన్, టాయిలెట్ నిర్మాణాలు మొదలైన కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు.గ్రామంలో ప్రతి కుటుంబానికి చెందిన సభ్యులు జాబ్ కార్డు వినియోగించుకొని ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. కొత్తగా ఎవరికైనా పనులు కావలసిన సందర్భంలో, సంబంధిత అధికారులు అవసరమైన సహాయం అందిస్తారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో అత్యుత్తమంగా పనిచేసిన కార్మికులు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకానికి సేవలందించిన వారు, పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న దివ్యాంగులు ఎంపీడీవో ,ఏపీవో శాలువ తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ లు భాగ్యలక్ష్మి,ఈసీ జనగాం సురేష్, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, అనిత,రజిత,నర్సింగాపూర్ ప్రధాన ఉపాధ్యాయులు ఎండి సర్వర్ అహ్మద్, అంగన్వాడి టీచర్ ఎర్రబెల్లి సరోజన,ఫీల్డ్ అసిస్టెంట్లు కేతిరి రాధిక,నల్లబెల్లి భాస్కర్, గ్రామస్తులు మునిగాల రామకృష్ణ,జనగాం ఎల్లయ్య, అజ్మీర రమేష్, కొమురయ్య, స్వామి,లక్ష్మణ్,తిరుపతి,సురేష్,రమ పాల్గొన్నారు.

# పశువుల కొట్టాలను ప్రారంభించిన ఎంపీడీవో శంకర్ నాయక్



స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 22 (జనంసాక్షి): చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో పనుల జాతర 2025 పనుల ప్రారంభోత్సవం, కొత్త పనుల భూమి పూజ కార్యక్రమంలో భాగంగా నిర్మాణం పూర్త యిన రైతు పల్లపు రాజమ్మ యొక్క పశువుల కొట్టాన్ని శుక్రవారం ఎంపీడీవో శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డీవో మాట్లాడుతూ శ్రీపతిపల్లి గ్రామంలో సన్నకారు రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన పశువుల కొట్టాల నిర్మాణం పూర్తి కాగా వాటిని ప్రారంభించడంజరిగిందని మరికొన్ని పశువుల కొట్టాల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మోహన్ రావు, టెక్నికల్ అసిస్టెంట్ చేరాలు, పంచాయతీ కార్యదర్శి అశ్విని, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, రంగు రమేష్ గౌడ్, మోతె మహే ష్,నక్క రాజయ్య,పిట్టల బాలయ్య,పల్లపు యాదగిరి, బైరి సత్యనారాయణ, కవిత, సంధ్య పాల్గొన్నారు.

## ఇంచార్జి కార్యదర్శితో ఇబ్బందులు పడుతున్నాం



చెన్నారావుపేట, ఆగస్టు 22(జనంసాక్షి): ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శితో ఇబ్బందులు పడుతున్నామని జల్లి గ్రామానికి చెందిన నూనె భాస్కర్, యాట సుధాకర్, కొర్ర మోహన్, అంబాల ప్రవీణ్‌లు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడారు. జల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి లేక నెలలు గడిచిపోయి ందన్నారు. గ్రామానికి కొత్త పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో ఇన్చార్జి అనే నిర్లక్ష్యం తో పంచాయతీ కార్యదర్శి వీరన్న గ్రామంలో నెలకొన్న సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. గ్రామంలో వర్షకాలం మొదలైనప్పటి నుంచి ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోయిందని ఎక్కడి మురికి నీళ్లు అక్కడే పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో గేట్ వాల్ లీకేజిల వల్ల త్రాగునీళ్లు కలుషితమవుతున్నాయని దీంతో గ్రామంలోని ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని అంతేకాక వీధిలైట్లు కూడా వెలగడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జల్లి గ్రామానికి పంచాయతీ కార్యదర్శి నియమించాలని అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు

• ఏవో శ్రీనివాసరెడ్డి



చిట్యాల ఆగస్టు 22 (జనంసాక్షి) 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్రీయ కృషి వికాస్ యోజన లో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణ ఉప ప్రణాళిక ద్వారా సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్ల కొరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏవో శ్రీనివాసరెడ్డి తెలిపారు . శుక్రవారం మండల కేంద్రంలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ భూపాలపల్లి డివిజన్ పరిధిలోని చిట్యాల మండలానికి కేటాయించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం (సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్) క్రింద వ్యవసాయ యంత్ర పరికరాలకై ఈ ఆర్థిక సంవత్సరం 2025- 26 కు గాను సన్న కారు, చిన్న కారు రైతులు, మహిళా రైతులకు ఎస్సీ, ఎస్టీ రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. ఈ పథకం కింద మండలానికి బ్యాటరీ స్ప్రేయర్స్ 90 ,పవర్ స్ప్రేయర్స్ 29, రోటివేటర్స్ 6, కల్టివేటర్స్ 8 ,సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 1, బ్రష్ కట్టర్ 2, పవర్ టిల్లర్ 1, స్ట్రాబేలర్ 2 కేటాయించడం జరిగింది. ఈ పథకానికి ఆసక్తి కలిగిన ఎస్సీ ,ఎస్టీ జనరల్ మహిళ రైతులు దరఖాస్తు తో పాటుగా పట్టాదారు పాస్ పుస్తకం కాపీ, ఆధార్ కార్డు కాపీ, కుల ధ్రువీకరణ పత్రం ,ట్రాక్టర్ కు సంబంధించిన పరికరాలకై రిజిస్ట్రేషన్ పేపర్స్ తో ఫోటో అతికించిన దరఖాస్తును మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయగలరని కోరారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్



**మల్హర్, ఆగష్టు 22(జనంసాక్షి):** మార్వడిగో బ్యాక్ నీ ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ సెక్రటేరియట్ ముట్టడి పిలుపుని వ్వడం జరిగింది. దానిలో భాగంగా మలహర్ రావు మండలంలోని కొయ్యూర్ పోలీసులు శుక్రవారం బీజేపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్ చెయ్యడాన్ని ఖండించారు. బీజేపి మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్ మాట్లాడుతు మార్వాడీలు మన దేశ ప్రజలే తప్పా పక్క దేశాల నుంచి అక్రమంగా చొరబడిన రోహింగ్యలు మాత్రం కాదని అన్నారు. మార్వాడిలకు అండగా భారతీయ జనతా పార్టీ ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం వరి నాట్లు నడుస్తున్న నేపథ్యంలో మన తెలంగాణలో చాలా మంది బీహారీలు వచ్చి నాట్లు వేస్తున్నారు వారిని కూడాగో బాక్ అంటారా విమర్శించారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో ఎస్టి మోర్చ జిల్లా నాయకులు సభవట్ నాగరాజు చౌహాన్, మండల ప్రదాన కార్యదర్శి వెన్నపురెడ్డి తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు వేమునూరి సతీష్ రెడ్డి, తోటపల్లి మహేంధర్ రెడ్డి ఉన్నారు.

## జానపద దినోత్సవ వేడుకలు



**బెల్లంపల్లి, ఆగష్టు 22, (జనంసాక్షి):** ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధుకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జానపద కళాకారులకు కొదవలేదని, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం తరఫున పేద కళాకారులకు వారి పొట్ట నిండే విధంగా జీవనోపాధిని సంఘం కల్పిస్తుందని తెలిపారు. బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు జంజర్ల దినేష్ కుమార్ మాట్లాడు తూ మరుగున పడుతున్నటువంటి జానపద కళలను ప్రోత్సహిం చాల్సిన అవ సం ం ప్రభుత్వం పైన ఉందని, కళాకారులకు జీవనోపాధిని కల్పించాల ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ సీనియర్ కళా కారులు బొంకురి రామచందర్, తోటపల్లి రాజేష్, మిట్టపల్లి మల్లేష్, శనిగరపు రాజేందర్, ఇనుముల రాయమల్లు, పోతర్ల లింగయ్య పాల్గొన్నారు.

## నెన్నెల హెడ్ మాస్టర్‌గా మధు మోహన్



**బెల్లంపల్లి, ఆగష్టు 22, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని హై స్కూల్ హెడ్ మాస్టర్‌గా శుక్రవారం మధు మోహన్ బాధ్యత స్వీకరించారు. నూతనంగా పదవిబాధ్యతలు చేపట్టిన మధు మోహన్ కు ఇంచార్జి హెచ్‌ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా నూతనంగా పదివి బాధ్యతలు స్వీకరించిన మధు మోహన్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచుతానని, మంచి ఫలితాలు వచ్చేలా అందరితో కలిసి కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మునిగిన పత్తి పంటలను సందర్శించిన మహాదేవపూర్ మండల బీజేపీ నాయకులు



**కాళేశ్వరం , ఆగష్టు 23 ,(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని అన్నారం, చంద్రుపల్లి తదితర గ్రామాలలో నీట మునిగిన పత్తి పంటలను మండల బీజేపీ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు బుడే శేఖర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పరిశీలించాలి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి చేనులు అన్నారం బ్యారేజ్ బ్యాక్ వాటర్ వలన ముంపునకు గురై సుమారు 300 ఎకరాలకు పంట నష్టం జరిగింది అని అన్నారు. ఈ 300 ఎకరాలకు నష్టపరిహారం చెల్లిస్తూ ఇలాంటి నష్టం మళ్లీ జరగకుండా శాశ్వత పరిష్కారం చూపే విధంగా బ్యాక్ వాటర్ వచ్చే ప్రాంతంలో కరకట్ట నిర్మించాలని ఈ ప్రాంత ప్రజల తరుపున డిమాండ్ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. నష్టపరిహారం ఎకరానికి 50 వేల చొప్పున చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ప్రస్తుతం మంత్రి గా ప్రభుత్వంలో కూడా ఉన్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం ప్రతిపక్షంలో ఉండి నేను మీకు న్యాయం చేయలేను అని చెప్పారు కానీ ఇప్పుడు పాలక పక్షంలో ఒక మంత్రి గా ఉన్నారు. కాబట్టి ఈ సమయంలో ఈ ప్రాంతానికి న్యాయం చేయలేకపోతే ఇంక మీరు ఎప్పుడు చేస్తారు అని ప్రశ్నించారు. ప్రస్తుత చెన్నూర్ ఎమ్మెల్యేగా, మంత్రి గా ఉన్న వివేక్ వెంకటస్వామి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే ప్రాంత ప్రజల గురించి పోరాటాలు చేశారు. పాలకవర్గంలోకి వచ్చిన తర్వాత ఇక్కడి ప్రజలను మర్చిపోయినట్టుగా అనిపిస్తుంది అని ఆయన అన్నారు. వందల ఎకరాల్లో నష్టం జరిగితే ఒక్క అధికార పార్టీ ప్రజాప్రతినిధి గాని ఏ ఒక్క అధికారి గానీ రైతుల వద్దకు వచ్చి వారిని పరామర్శించి ప్రభుత్వం తరుపున మేమున్నాము అని ఎలాంటి భరోసా కల్పించకపోవడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం కళ్ళు తెరిచి ఈ ప్రాంత ప్రజలకు జరిగిన నష్టానికి తక్షణమే సహాయం అందించాలని లేనిపక్షంలో భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు, రాస్తారోకోలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్, కార్యదర్శి గోర శ్రీకాంత్, అన్నారం గ్రామ శాఖ అధ్యక్షులు ముల్కల నరేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు గోక లక్ష్మణ్, బండము ఆదిరెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పనుల జాతర



**బెల్లంపల్లి, ఆగష్టు 22, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో శుక్రవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం పనుల పండగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. ఈసందర్భంగా నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమే పనుల జాతర అని అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో గ్రామాల్లో మట్టి రోడ్లు, సీసీ రోడ్లు, పశువులపాకలు, పాఠశాలల మరమ్మతులు, కోళ్ల షెడ్లు వంటి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడమే పనుల జాతర ప్రధాన లక్ష్యం అన్నారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పనికి హాజరైన కూలీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, ఎంపిడిఓ అబ్దుల్ హై, పంచాయతీరాజ్ ఏఈ మహేందర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజన్న యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక మోతాదులో ఎరువులు వాడొద్దు

- బిమిని ఏడిఏ సురేఖ



**బెల్లంపల్లి, ఆగష్టు 22, (జనంసాక్షి):** అధిక మోతాదులో రసాయనిక ఎరువులు వాడొద్దని బిమిని ఏడిఏ సురేఖ అన్నారు. శుక్రవారం ఆమె నెన్నెల మండల కేంద్రంలోని వ్యవసాయ క్షేత్రాలను పర్యటించారు. ఈసందర్భం గా ఆమె మాట్లాడుతూ రైతులు యూరియా ఎకరానికి ఒక బస్తా వాడాలన్నారు. ఎక్కువ యూరియా వాడడం వల్ల పచ్చ దనం పెరిగి పంటను ఆశించే పురుగులు ఉధృతి పెరిగి పురుగు మందులు ఖర్చు పెరు గుతుందన్నారు. దీంతో తెగులు వచ్చే అవకాశం ఉంటుందని, యూరియా ఎకరాకు ఒక బస్త మాత్రమే వాడాలని రైతులకు అవగాహన కల్పించారు. యూరియాతో పాటు ఇతర ఎరువులు ఏదైనా కూడా దఫా దపాలుగా వేసుకోవడం వల్ల మొక్కకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వరిలో నాటు వేసుకునే ముందు ఎకరాకి ఒక బస్తా డిఏపి, అరబస్తా యూరియా, అరబస్తా పొటాషియం కలిపి దమ్ములు వేసుకోవాలని సూచించారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారిణి పుప్పాల సృజన, ఏఈఓ రామచందర్ ఉన్నారు.

## లక్ష్మీపూర్ గ్రామంలో పొలాల పండుగ ఉత్సవాలు



**జైనథ్ ఆగష్టు 22 (జనంసాక్షి):** జైనథ్ మండల కేంద్రంలోని లక్ష్మీపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పొలాల పండుగ అంగరంగ వైభవంగా గ్రామస్తులు బాజా భజంత్రీలతో ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా లోక రఘురాం రెడ్డి పరివార్ ముందు ఎడ్ల జోడి ఎలాగైతే పోతుందో అదే మాదిరిగా ఈ సంవత్సరం కూడా లోక పరివార్ వారి జోడి ముందు వెళ్లడం జరిగింది దానితో గ్రామస్తులు అందరూ సాంప్రదాయ బద్ధంగా పొలాల పండగ జరిగిందని ఎంతో సంతోషిస్తున్నారు ఈ పొలాల పండగ ఇలానే ప్రతి సంవత్సరం జరుపుకోవాలని ఆ గ్రామ కారోబార్ మడవి అశోక్ ఆ భగవంతున్ని అందరూ కలిసిమెలిసి మెలసి ఉండాలని ఆ భగవంతున్ని కారోబార్ మడవి అశోక్ వేడుకున్నారు.

## జాబ్ మేళాకి అనుహ్యా స్పందన




**నస్పూర్ ఆగష్టు 22 (జనంసాక్షి):** నస్పూర్‌లోని సృష్టి ఇనిస్టిట్యూట్, సమర్థనం దివ్యాంగుల సేవా సంస్థ అద్వర్యంలో నిరుద్యోగ యువతి యువకుల కోసం హైదరాబాద్ లోని ప్రముఖ కంపెనీ లతో నిర్వహి ంచిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన రావడం జరగింది.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ట్రస్మ వర్కింగ్ అధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్ర పాణి పాల్గొని మాట్లాడుతు యువత చెడు వ్యసనాలకు లోను కాకుండ మం చి ప్రవుత్తి ని కలిగి ఉండాలనీ ,చిన్న వయసులోనే ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు బాసటగా నిలవాలని జీవితం లో ఉన్నత శిఖరాలను అందుకోవాలన్నారు. నిరుద్యోగులకు ఈ అవకాశం అందించిన సృష్టి ఇనిస్టిట్యూట్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది హాజరు అవ్వగా 30 మందికి ఆఫర్ లెటర్ లను అందించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా అసోసియేటెడ్ అధ్యక్షుడు రేగల్లా ఉపేందర్, మండల అధ్యక్షుడు మైదం రామకృష్ణ,కార్యదర్శి వూట్ల సత్యనారాయణ సృష్టి స్కూల్ కరస్పాండెంట్ అంబాల రాజ్ కుమార్,సమర్థనం రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ ,సృష్టి డైరెక్టర్ బింధియా శంకర్, లావణ్య ,శైలజ వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

• ఏఎస్పీ శివం ఉపాధ్యాయ



**ఏటూరునాగారం,ఆగష్టు 22(జనంసాక్షి):** మండలంలో వినాయక చతుర్థిని పురస్కరించుకొని ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆధ్వర్యంలో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి ఏ ఎస్పీ సూచనలు చేయడం జరిగింది. వినాయక విగ్రహాలు ప్రతిష్టించే ప్రతి ఒకరు ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలి. ప్రతి మండపంలో సీసీటీవీ కెమెరాను ఏర్పాటు చేసుకోవాలి.మండపాల దగ్గర విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలిప్రతిరోజు రాత్రి ఇద్దరు మండపాల దగ్గర విధిగా హాజరుగా ఉండాలి. గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని సూచించడం జరిగింది. గణేష్ ఉత్సవాల్లో డీజే లకు అనుమతులు లేవని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ రాజకుమార్, నరేష్, రచిత్ర గణేష్ మండపాల నిర్వాహకులు, అన్ని మతాల పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపు



**చెన్నారావుపేట, ఆగస్టు 22 (జనంసాక్షి):** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవానుడి ప్రతిమతో ఊరేగింపు నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి ముగింపు వేడుకల్లో భాగంగా శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని శ్రీకృష్ణ భగవానుడికి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో చెన్నారావుపేట మండల కేంద్రంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఓం ప్రకాష్ ఆచారి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రామ్ రెడ్డి, కిరణ్ ఆచారి, శరత్, హనుమయ్య, కట్టయ్య, రావణ ఆచారి, పద్మ, విక్రమాచారి, కానిస్టేబుల్ క్రాంతి కుమార్, భక్తులు పాల్గొన్నారు.

## డా,,దేవేందర్ రెడ్డి చికిత్సకు ప్రశంసా పత్రం




**నిర్మల్ ,ఆగస్టు22,(జనంసాక్షి):** జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ దేవేందర్ రెడ్డి చికిత్సను గుర్తించి ఆర్మీ మేజర్ ప్రశంసా పత్రాన్ని పంపారు. వివరాల్లోకి వెళ్తే.. గత రెండు నెలల కిందట ఆర్మీ మేజర్ హైదరాబాద్ నుంచి జబల్ పూర్ కు బదిలీ అయ్యాడు. ఈ మేరకు తన కుటుంబంతో కలిసి నిర్మల్ మీదుగా జబల్ పూర్ వెళ్తుండగా... స్థానిక కొండాపూర్ బ్రిడ్జి వద్ద ప్రమాదం జరిగింది. వారిని స్థానికులు నిర్మల్ లోని దేవేందర్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కి తీసుకువచ్చారు. ఈ మేరకు డాక్టర్ దేవేందర్ రెడ్డి 24 గంటలు హాస్పిటల్లోనే ఉండి మేజర్ కుటుంబానికి అత్యుత్తమ చికిత్సను అందించారు. అనంతరం వారిని ఆర్మీ హాస్పిటల్ కు తరలించారు. దీంతో దేవేందర్ రెడ్డి సేవలను ఆ మేజర్ గుర్తుంచుకొని, నిర్మల్ పోలీసులకు ప్రశంసా పత్రాన్ని పంపించి ,డాక్టర్ కు అందించాలని కోరారు.దీంతో ఈ ప్రశంసా పత్రాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలోని సబ్ డివిజనల్ కార్యాలయంలో ఏఎస్పీ రాజేష్ మీనా డాక్టర్ దేవేందర్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్, రూరల్ ఎస్ ఐ లింబాద్రి పాల్గొన్నారు.


# విజయ డైరీని పరిశీలిస్తున్న పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య

• చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి
• పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచాలి



**లక్షెట్టిపేట, ఆగస్టు 22 (జనంసాక్షి):** మార్కెట్లో పాలకు డిమాండ్ ఉన్న నేపథ్యంలో సాధ్యమైనంత వరకు పాల సేకరణ, ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి కృషి చేయాలని తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. శుక్రారం మండల కేంద్రంలోని తెలంగాణ విజయ పాల డెయిరిని పరిశీలించి మాట్లాడారు. పాల ఉత్పత్తిని పేంచేందుకు ప్రతి ఒక్కరు కష్టపడాలని రైతులను కూడ బాగస్వాములు చేసి ఉత్పత్తిని పెంచాలన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతులకు, పశువులకు ఇన్సురెన్సు సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విజయ డెయిరి ద్వారా ప్రజలకు విద్యార్థులకు మంచి నాణ్యమైన పాలను పాల పదార్థాలను ప్రభుత్వం అందిస్తు ందని, ఇప్పటి వరకు ఆరు బీఎంసీలను ప్రారంభించామని, రాష్ట్రంలో వంద రోజుల్లో సుమారు వందకు పైగా డెయిరి పార్లర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పశువులకు మంచి ఆహారాన్ని అందిస్తే పాల దిగుబడి అధికంగా వస్తుందని రైతులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. పాల అమ్మకాలు విద్యా సంస్థలే కాకుండా సివిల్ మార్కెట్లో అమ్మకాల పేంచేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. అనంతరం డెయిరిలోని పరికరాలు, రికార్డులు, ప్యాకింగ్ విధానాన్ని పరిశీలించి సిబ్బందికి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జీఎం పీ అండ్ఐ. మధుసుధన్ రావు, డీడీ నందకుమారి, మేనేజర్ డి. నవీన్ డిస్ట్రిబ్యూటర్లు డెయిరి సిబ్బంది

# మందమర్రి ఏరియాలో మల్టీ డిపార్టుమెంటల్ సమావేశాలు



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 22 (జనంసాక్షి):** సింగరేణి సంస్థ సి.ఎం.డీ బలరాం ఆదేశాల మేరకు సంస్థ వ్యాప్తంగా మల్టీ డిపార్టుమెంటల్ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్లో మందమర్రి ఏరియా ఇన్చార్జ్ జీ.ఎం. విజయ ప్రసాద్ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సంస్థ ఉత్పత్తి,ఉత్పాదకత లక్ష్యాలు, భూగర్భ,ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం, సంక్షేమ,ఆర్థిక అంశాలపై విపులంగా చర్చించారు. అలాగే కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, ఎదుర్కోవాల్సిన సవాళ్లు, లక్ష్య సాధన కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.ఉద్యోగులు ఇచ్చిన సూచనలు పాటించడం వల్ల ఉత్పాదకత పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ నిబద్ధతతో కేటాయించిన పనులు నిర్వర్తిస్తే సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని యాజమాన్యం పేర్కొంది.ఈ సమావేశంలో రామకృష్ణాపూర్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, డీజీఎం ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఎస్.ఇ కిరణ్కుమార్, డీవై సీ.ఎమ్.ఓ డాక్టర్ ప్రసన్నకుమార్తో పాటు యూనియన్ నాయకులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఆర్పి3 గనిని సందర్శించిన ఏఐటీయూసీ నాయకులు



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియా ఎస్ఆర్పీ3 బొగ్గు గనిని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెల్సుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కార్మికులు అనేక విషయాలు వారి దృష్టికి తీసుకురావడం జరిగింది.ముఖ్యంగా గనిలో ట్రాక్ లైను ప్రాబ్లం ఉండటం వల్ల ప్రతిరోజు టబ్బులు పడిపోవటం, లైన్మెన్ లకు కావలసిన గుటకలు, తుంటలు,లైనర్స్,ఐ బోల్ట్లు సరఫరా చేయడం లేదని,ట్రామర్లకు అవసరమైన ఐరన్ జాములు కనీసం లూబ్రికేషన్ ఆయిల్ కూడా సరిగ్గా సరఫరా చేయడం లేదని,టబ్బులకు సగం వరకు మలిమ ఉన్నను వాటిని శుభ్రం చేయించడం లేదని,గతంలో కూడా యూనియన్ నాయకులు వెళ్లినప్పుడు ఇదే సమస్యలు మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినను ఇంతవరకు పరిష్కారం చేయలేదని, అధికారులు గనిమీద సమస్యలపై దృష్టిని కేంద్రీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, జిఎం చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య,శ్రీనివాస్ ,పిట్ కార్యదర్శి మురలీ చౌదరి ,సహాయ కార్యదర్శి అంబాల రవి ,ఉపాధ్యక్షులు తౌటం మల్లేష్ పాల్గొన్నారు.

# ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న డీఎల్పీవో



**రాయపర్తి,ఆగస్టు 22(జనంసాక్షి):** మండలంలోని గట్టికల్ గ్రామంలో యుపీఎస్ పాఠశాలను సందర్శించి ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు కార్యక్రమంలో డీఎల్పీవో వేదవతి పాల్గొని మహిళా విద్యా వాలంటీర్ లకు పుస్తకాలు పంపిణీ చేసి,మహిళలకు తడిచెత్త పొడి చెత్త ఎరువు తయారీ గురించి అవగాహన కలిగించారు.అంగన్వాడీ సెంటర్ ను,స్కూల్లో మిడ్ డే మీల్స్ తనిఖీ చేసి వాటి నిర్వహణకు సంబంధించి వివరాలు అడిగి,సమర్థవంతంగా నిర్వహించాలని తగు సలహాలు,సూచనలు అందించారు.అనంతరం పనుల జాతర కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించి,ఉపాధి హామీ దివ్యాంగులకు,గ్రామ పంచాయతీ సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్లను సన్మానించి,కమ్యూనిటీ ఇంకుడుగుంత,వ్యక్తిగత ఇంకుడుగుంతలకు ముగ్గు పోసి,పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్,యుపీఎస్ స్కూల్హెడ్ మాస్టర్ నరసింహారావు,అంగన్వాడీ టీచర్ రాణి,పంచాయతీ కార్యదర్శి గాదె సుమలత,వి.వో అధ్యక్షులు సంధ్యారాణి,సీఏ ధనలక్ష్మి,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మేరుగు సంతోష్,చిన్నాల రాజు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలి

• మండల వ్యవసాయ అధికారి ఐలయ్య

**గణపురం, ఆగస్టు 22(జనంసాక్షి):** వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, మహిళా, చిన్నకారు, సన్నకారు రైతులకు సబ్సిడీ పై రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు అందజేస్తుందని, మండలాల పరిధిలోని ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఐలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న రైతులకే ఈ రాయితీ పరికరాలు అందజేస్తున్నామని, సెప్టెంబర్ 6వ తేదీ వరకు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, భూమి పట్టాపాస్ బుక్, కుల ధ్రువీకరణ పత్రం ట్రాక్టర్ పరికరాల కొసం ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పేపర్స్ లను జిరాక్స్ ను మండలంలోని వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈఓలకు అందజేయాలన్నారురాయితీపై బ్యాటరీ స్ప్రేయర్లు 62, పవర్ స్ప్రేయర్లు 20, రోటోవేటర్స్ 4, కల్టివేటర్లు 5, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 1, బ్రష్ కట్టర్ 2, పవర్ టిల్లర్ 1, స్ట్రాబెలర్ 1, అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఐలయ్య విజ్ఞప్తి చేశారు.

# బిజెపి నాయకుల ముందస్తు అక్రమ అరెస్టు



**కాళేశ్వరం , ఆగస్టు 23 ,( జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ జి హెచ్ ఎం సి పరిధిలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మురుకు నీటి సమస్య మరియు చెత్త చెదారం పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న తరుణంలో శుక్రవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు తెలంగాణ సెక్రటేరియట్ భవన్ ముట్టడికి పిలుపునివ్వగా మహాదేవపూర్ మండలంలోని బిజెపి నాయకులను మహాదేవపూర్ పోలీసులు తెల్లవారు జామున 5 గంటలకు ముందస్తు అక్రమ అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ఒక నియంత పాలన చేస్తుందని నిజంగా మీరు అభివృద్ధి చేసి ఉంటే ఈ అక్రమ అరెస్టులతో పనేందని ఆయన ప్రశ్నించారు. ఈ రోజుల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మరియు మంత్రులు ఏ ఊరికి వెళ్ళినా జనం తిరగబడుతున్నారని 6 గ్యారంటీలు ఏమయ్యాయి అని నిలదీస్తున్నారని ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయనీ ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా స్థానిక ఎన్నికలు నిర్వహించలేదంటే ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పని చేస్తుందో జనానికి అర్థం అవుతుందన్నారు. కేవలం స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని స్థానిక ఎన్నికలు ఎప్పుడు పెట్టిన ప్రజలు ఈ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. అరెస్టు చేయబడిన వారిలో మహాదేవపూర్ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్,మండల ప్రధాన కార్యదర్శులు బల్ల శ్రావణ్ కుమార్, లింగంపల్లి వంశీ,ఉపాధ్యక్షులు సూరం మహేష్ రెడ్డీ, కోశాధికారి ఉదారి పూర్ణచందర్ ,బీజేవై ఎం జిల్లా ఉపాధ్యక్షులు  మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే రేవూరి



**నడికూడ, ఆగస్టు 22 (జనం సాక్షి):**గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి, తద్వారా అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర 2025 పనుల ప్రారంభోత్సవం, కొత్తగా ప్రారంభించే పనులకు భూమి పూజ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన, ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ కు భూమి పూజ, పల్లే దవాఖాన ప్రారంభోత్సవం, క్యాటిల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన, అనంతరం రాయపర్తి గ్రామంలో అంగన్వాడీ భవనానికి ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పరకాల నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తన ప్రధాన ధ్యేయమని తెలిపారు. గత ప్రభుత్వంలో శిలాఫలకాలకే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి ముసుగులో దోచుకు తిన్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నవీన్, తహసిల్దార్ రాణి, ఎంపీడీవో జి. విమల, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, మండల సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మారమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన



**నర్సంపేట ఆగస్టు 22 (జనం సాక్షి)**నర్సంపేట పట్టణంలోని ద్వారక పేట లో. ఘనంగా మారమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన గురువారం జరిగినట్లు మోతే తిరుపతి రెడ్డి. తెలిపారు ఆయన మాట్లాడుతూ మోతే శివుని ట్లగోత్రం వంశస్థలంచే మారమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట చేపట్టినట్టు ఆయన తెలిపారు అమ్మవారికి అభిషేకం నిర్వహించినట్టు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని. అదేవిధంగా బోనాలు సమర్పించినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మోతే సంపత్ రెడ్డి. మోతే నరేందర్ రెడ్డి. ఇంద్రసేనారెడ్డి. రాజశేఖర్ రెడ్డి. వేణు. ప్రసాద్ రెడ్డి. డాక్టర్ మోతే కిరణ్ రెడ్డి. నవత తదితరులు పాల్గొన్నా

# అర్చకఉద్యోగాన్నే నమ్ముకున్నాము ఆదుకోండి



**బచ్చన్నపేట  ఆగస్టు 23 ( జనం సాక్షి):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో ఉన్నటువంటి శ్రీ కొడవటూరు సిద్దేశ్వర దేవస్థానంలో అర్చక ఉద్యోగాన్ని నమ్ముకుని బతుకుతున్న తమ కుటుంబానికి ఉద్యోగం కల్పించి తమకు న్యాయం చేయమని కొడవటూరు సిద్దేశ్వర దేవస్థానం మాజీ అర్చకులు సంగమేశ్వర కుటుంబం సిద్దేశ్వర స్వామి దేవస్థానం ఎదురుగా బ్యానర్లతో శాంతియుతగా నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే  మాజీ అర్చకులు సంగమేశ్వర కుమారుడు ఓంకార్ మాట్లాడుతూ మఠం సంగమేశ్వర్ మా నాన్న ఈ దేవస్థానంలో సీనియర్ అర్చకులు దేవస్థానంలో 1987, 88, 89, 90. సంవత్సరంలో స్వామివారి సన్నిదిలో ఉచిత అర్చక సేవ చేసినాడు 1991లో దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో 150 రూపాయ మొదటి జీతంతో అర్చక ఉద్యోగంలో చేరారు.మా నాన్న సంగమేశ్వర గత 33 సంవత్సరాలుగా ఇక్కడ  అర్చక ఉద్యోగం చేశాడని మా నాన్న సంగమేశ్వర్ పదవి విరమణ పొంది నెలల తరబడి కావొస్తుంది. పదవి విరమణతో మా కుటుంబానికి ఎలాంటి జీవనాధారం లేకుండా పోయింది అన్నాడు. మా నాన్న మేము ముగ్గురు కుమారులం ఆ ముగ్గురిలో ఒక్కరికి కూడా ఈ దేవస్థానంలో ఎలాంటి ఉద్యోగం లేదు.సిద్దేశ్వర దేవస్థానంలో పరిచారక పోస్టు ఖాళీగా ఉన్న నోటిఫికేషన్ వేశారు.కాని ఎందుకు  నోటిఫికేషన్ నిలిపివేశారు అని ప్రశ్నించారు.పరిచారక ఉద్యోగానికి నాకు అన్ని విధాలుగా అర్హుడ్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ,  నిర్వహించిన ప్రవేశ, వర, ప్రవర పరీక్షలలో మూడు పరీక్షలలో ఉత్తీర్ణత అయ్యాను. ఈ దేవాదాయ ధర్మదాయ శాఖ నోటిఫికేషన్ వేసేలోపు మా వయసు అర్హత దాటిపోయేలా ఉంది. మాకు కనీసం అర్హత వయసు ఉన్నప్పుడు నోటిఫికేషన్ మా కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చుకాదా అని ఆవేదన వ్యక్తపరిచారు.  నోటిఫికేషన్ వేసినప్పుడు మేమంటే గిట్టని వ్యక్తులు నోటిఫికేషన్ నిలుపుదల కోసం హైకోర్టులో కేసు వేయడం ఎంతవరకు సమంజసం అని వారిని ప్రశ్నించారు. మీరు నోటిఫికేషన్ వెయ్యకపోవడం వల్లనే తీసిన దేవస్థానం నమ్ముకున్న మేము రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని  న్యాయం జరిగే వరకూ ఈ నిరసన పోరాటం కొనసాగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలోమఠం. ఓంకార్, మఠం నందీశ్వర్, చంద్రప్రకాష్, చరణ్ కుమార్, కిషోర్, కోటేశ్వర్, సాయి, మహేష్, సంగమేశ్వర్, జగన్మాత, లీల, రేణుక, అంబిక, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి మతోన్మాద విధానాలను శాఖ స్దాయిలో నుండి వ్యతిరేకించాలి



**తోర్రూరు  ఆగస్టు 22  ( జనం సాక్షి )** దేశంలో బిజెపి పార్టీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పి కొట్టేందుకు గ్రామ శాఖల స్దాయిలో నుండి పోరాటాలు ఉదృతం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య అన్నారు. తొర్రూరు మండల కేంద్రంలో తిరుమల ఫంక్షన్ హల్ లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సిపిఎం జిల్లా స్దాయి రాజకీయ శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించి వారు మాట్లాడారు. కేంద్రం లో బిజెపి పార్టీ అడిందే ఆట,పాడిందే అన్న చందంగా తయారైందని మండిపడ్డారు. స్వతంత్రంగా పని చేసే ఎన్నికల సంఘాన్ని చేతిలోకి తీసుకోని బిహార్ లో సామూహికంగా ఓట్ల తొలగింపు చేపట్టి రాజ్యానికి విరుద్ధంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేసిందని వారు పేర్కొన్నారు. బిజెపి మెజారిటీ మతాన్ని రెచ్చగొట్టి ఆయా ఓట్లను ఐక్యం చేసి ఎన్నికల్లో లబ్ది పొందుతుందన్నారు. ప్రజాస్వామాన్యాన్ని అణచి వేస్తుందని, అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తుందన్నారు. మైనార్టీలు, దళితులు, గిరిజనులు, మహిళలపై దాడులకు పాల్పడుతూ సామాజిక న్యాయాన్ని  దెబ్బతీస్తుందన్నారు.అనంతరం  గునిగంటి  రాజన్న ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన శిక్షణ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో గట్టెక్కడానికి అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను అమలు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని దుయ్యబట్టారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను గ్రామ స్థాయిల లోకి తీసుకువెళ్ళి ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. క్లాసులు ప్రారంభ సూచికగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు జన్నపురెడ్డి సోమిరెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమం లో  జిల్లా కమిటి సభ్యులు  బొల్లం అశోక్,  మండల కార్యదర్శి యం.డి.యాకూబ్, గునిగంటి మోహన్, సీతారాం, హరి,మండల నాయకులు యం.సాంబయ్య, జె.శ్రీనివాస్, దొనక దర్గయ్య, సాయి మల్లు, జితేందర్ రెడ్డి, డి.యాకయ్య, బొల్లం దొమ్మటి సోమయ్య, తిమ్మిడి రవి, యనమాల క్రాంతి కుమార్, బోర స్వామి, వెంకటేశ్వర్లు, ఉమ్మ గాని యాకయ్యతదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, ఆగస్టు 22 (జనం సాక్షి):**పనుల జాతర – 2025 (పనుల ప్రారంభోత్సవం, కొత్తగా ప్రారంభించే పనులకు భూమిపూజ కార్యక్రమం) లో బాగంగా పరకాల మండలం నాగారం గ్రామంలో శుక్రవారం రోజున అంగన్వాడి భవనంకు శంకుస్థాపన, అలియాబాద్ గ్రామంలో గ్రామపంచాయతీ భవనంకు శంకుస్థాపన, పోచారం గ్రామంలో అంగన్వాడి భవనంకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం పోచారం గ్రామంలో విద్యార్థులకు బ్యాగులు, బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనుల జాతర పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి అయినవి, శాంక్షన్ అయిన పనుల, ప్రారంభం కానివి వాటికి శంకుస్థాపన చేసే కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో వైద్యపరంగా, వ్యవసాయ పరంగా అన్ని కార్యక్రమాలు చేపట్టామన్నారు.గత పాలకుల దోపిడితో అధిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సర్దుబాటు చేసుకుంటూ అంచలవారిగా ప్రాధాన్యత క్రమంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నదని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి చేయడంతో పాటు వసతి గృహాల లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని వసతులను కల్పించడం జరుగుతుందని,కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు పేద విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసి ఉన్నత విద్యను అభ్యసించేందుకు  జరుగుతుందని అన్నారు.

# ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 22 ( జనం సాక్షి )** :నేడు 23న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యం లో హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరుగనున్న మహాధర్నాలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్ ) రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ పిలుపునిచ్చా రు. డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మహాధర్నా పోస్టరును ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ పే రివిజన్ కమిషన్ (పిఆర్సి) రిపోర్టు ను తెప్పించుకొని వెంటనే 01 జూలై 2023 నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. పిఆర్సి గడువు ముగిసి రెండు సంవత్సరా లు పూర్తి అయినప్పటికీ రాష్ట్ర ప్రభు త్వం పి ఆర్ సి అమలు చేయడంలో చొరవ తీసుకోక పోవడం ఉద్యోగుల, ఉపాధ్యా యుల పట్ల వారి నిర్లక్ష్య వైఖరిని స్పష్టం చేస్తుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న 5 విడతల కరువు భత్యం (డిఏ) విడుదల చేయాల న్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా కేవలం తెలంగాణలో మాత్రమే 5 డిఏలు పెండింగ్ లో ఉన్నా యని తెలిపారు. పి ఆర్ సి, డి ఎ ల గురించి అడిగిన ప్పుడల్లా గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఆర్థిక అవినీతిని ఏకరువు పెడుతున్నారే తప్ప ప్రస్తుత వారి వైఖరిని స్పష్టం చేయడం లేద న్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ భవిష్యత్తు అవసరాల కోసం దాచుకున్నజనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జిపిఎఫ్) నిధుల ను కూడా విడుదల చేయకుండా సంవత్సరాల కొద్ది పెండింగ్లో ఉంచడం శోచనీయం అన్నారు. పదవీ విరమ ణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే విడుదలచేసి వారి ప్రయోజనాలను కాపాడాల న్నారు. ఇలాంటి 31 డిమాండ్లతో 23న జరిగే మహా ధర్నాలో తెలంగాణరాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పాఠ శాలల ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు చిక్కుడు శ్రీనివాస్, మండల నాయకులు కె రాజు,బి సోమనారాయణ, వై శ్రీనివాస్, జి శ్రీనివాస్, శ్రీనాథ్, జి రవి,శ్రీనికాంత్, ఖాదర్ పాషా,వేణుగోపాల్,పి రాజు, నాగరాజు, గోపాలకృష్ణ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం సందర్భంగా కోటగుళ్లలో గోమాతలకు పూజలు



**గణపురం, ఆగస్టు 22 (జనం సాక్షి )**కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లోశ్రావణమాసం చివరి శుక్రవారం కోట గుళ్ళు గోశాల గోమాతలకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రతి శ్రావణమాస చివరి శుక్రవారం గణపేశ్వరునికి భవానీ మాతకు నిజామాబాద్ సిపి పోత రాజు సాయి చైతన్య కీర్తి దంపతుల ఆధ్వం ్యంలో పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవా యితీగా వస్తుంది. వారు అందజేసిన పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పిం చారు. ఈ సందర్భంగా నందీశ్వరుని కి గణపేశ్వ రునికి రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం పూలమాలలో పట్టు వస్త్రాలతో స్వామివారిని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరిం చారు. శ్రావణమాసం చివరి శుక్రవారం అమావాస్య పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కోటగుళ్ల దేవాలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగాయి అనంత రం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్ర సాదాలు మహిళలకు అమ్మవారి గాజులను అందజేశారు. స్వామి వారికి భవాని మాతకు పట్టు వస్త్రాలు సమర్పించిన నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య, కీర్తి దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## కాళేశ్వరంలో పనుల జాతర

**కాళేశ్వరం , ఆగస్టు 23 , (జనం సాక్షి )** తెలంగాణ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం పనుల జాతర 2025లో భాగంగా భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామపంచాయతీ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్ ఇంకుడు గుంత నిర్మాణంలో భాగంగా ముగ్గు పోసారు. ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న మబ్బు తిరుపతి కి సన్మానం చేయడం జరిగినది. ఈ పనుల జాతర కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధాన ఆచార్యులు బాలకృష్ణ, ఏపిఎం రాజన్న , పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ మరియు ఐకెపి సిసి శంకర్, వివో ఏ శ్రీదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్,పాఠశాల సిబ్బంది, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా లక్ష పుష్పార్చన



**కాళేశ్వరం , ఆగస్టు 23 ,( జనం సాక్షి ).** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆల యం లోని శుభానందా దేవి ఆలయంలో శుక్రవారం లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ మరియు అర్చక వేద పండితుల ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన సామూహిక లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్.మహేష్ , మహిళలు మరియు గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా డాక్టర్ రాధాకృష్ణ

**పరకాల, ఆగస్టు 22 (జనం సాక్షి):**పరకాల మండల ప్రత్యేక అధికారి గా పని చేసిన డాక్టర్ కే విజయభాస్కర్ పెద్దపల్లి జిల్లా పశు వైద్యాధికారి గా పదోన్నతి పై వెళ్లగా, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డాక్టర్ వై రాధాకృష్ణ జిల్లా పశు వైద్యాధికారిని పరకాల మండల ప్రత్యేక అధికారిగా నియమించారు. శుక్రవారం రోజున ఆయన భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూయంపీడీఓ,సిబ్బంది సహకారంతో ప్రజలకు సేవలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, పంచాయతీ రాజ్ ఏఈ యన్ శ్రీలత, ఏపిఓ ఇందిర ,ఈసీ రజనీకాంత్, కార్యాలయ ఈజీయస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు వికలాంగులకు మల్టీ పర్పస్ వర్కర్లకు సన్మానం



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 22 ( జనం సాక్షి )** :పనుల జాతర కార్యక్రమంలో భాగంగా గన్ పూర్ స్టేషన్ మండలంలో ని అక్కపెల్లి గూడెం,ఇప్పగూడెం గ్రామ పంచాయతీలో గ్రామపంచాయతీలో గ్రామసభ లు ఏర్పాటు చేసి ఉపాధి హామీ లో ఎక్కువ పని దినాలు చేసిన కూలీలను వికలాంగులను,మల్టీపర్పస్ వర్కర్లను శుక్రవారం ఎంపీడీవో విజయశ్రీ శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పెండ్లి కుమారస్వామి భూమిలో కొబ్బరి తోట పెంపకం కార్యక్రమాన్ని భూమి పూజ చేయడంజరిగింది. పనుల జాతర కార్యక్రమంలో లబ్ధిదారులు ఉమారాణి పశువుల కొట్టం నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. రాష్ట్రంలో భూమి అభివృద్ధి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చే ఈజీఎస్ లోమంచి పనిగుర్తింపుతీసుకొచ్చిన అక్కపెల్లిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శిని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయశ్రీ, ఏపీఓ ప్రేమయ్య, పంచాయతీ కార్యదర్శి నరేష్, బిల్ కలెక్టర్ మంజుల,అవినాష్ గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు ఉపాధి హామీ కూలీలు, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**పరకాల, ఆగస్టు 22 (జనం సాక్షి):**పరకాల పట్టణంలో శుక్రవారం రోజున సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిరంజీవి అభిమాన సంఘం పరకాల నియోజకవర్గ అధ్యక్షుడు బొచ్చు భాస్కర్ ఆధ్వర్యంలో అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బొచ్చు భాస్కర్ మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టి, అగ్రశ్రేణి నటుడుగా ఎదిగి, అనేక సామాజిక కార్యక్రమాలు బ్లడ్ బ్యాంక్ వంటి వాటిని నిర్వహిస్తూ స్ఫూర్తిగా నిలిచిన నటుడు మెగాస్టార్ చిరంజీవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మడికొండ శ్రీను, బొచ్చు రవికుమార్, ఏకుశంకర్, సిలువేరు రాఘవ, రవి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన మాజీ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 22 ( జనం సాక్షి )** :మండలంలోని తాటికొండ గ్రామంలో అక్కెన పల్లి మల్లయ్య గుండెపో టుతో మృతిచెందడం జరిగింది. విష యం తెలుసుకున్న స్టేషన్ ఘన పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరా మర్శించి, 5 వేల రూపాయలు ఆర్థికసాయం అందచేసారు. అదేవిదంగాగత ఐదు రోజుల క్రితం దేశిని రమేష్,దేశిని సతీష్ యొక్క తల్లి దేశిని లలిత మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘన్పూర్ మాజీ వైస్ ఎంపిపి మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి శుక్రవారం మృతురాలికుటుంబాన్ని పరామర్శించి,5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబసభ్యులు, కుల పెద్దలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్ నాయక్



**పర్వతగిరి ఆగస్టు 21 జనం సాక్షి**పర్వతగిరి మండల కేంద్రం లోని దేవిలాల్ తాండకు చెందిన గుగులోతు రంగమ్మ 10 రోజుల క్రితం ఇంటి దగ్గర కింద పడి ఎడమ చేతికి గాయమై ములుగు రోడ్డు లోని లలిత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రంగ మ్మను పరామర్షించి మనో ధై ర్యాన్ని కల్పించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్. రంగమ్మ కుటుంబాన్ని పార్టీ తరపున ప్రభుత్వపరంగా అన్ని విధాలు ఆదుకుంటామని తెలిపారు. లలిత హాస్పిటల్లో రంగమ్మకు మెరుగైన వైద్యం అందించి తొందరగా కోలుకునే విధంగా చూడాలని డాక్టర్ ని కోరారు ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల నరెడ్ల సంతోష్ వారితోపాటు బాధిత కుటుంబ సభ్యులకు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్యాంక్ ఖాతాదారుల దినోత్సవం



**కొత్తగూడ ఆగస్టు 22(జనంసాక్షి):** మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఇండియన్ బ్యాంక్ ఖాతాదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించిన బ్యాంక్ మేనేజర్ నరేష్ అనంతరం మాట్లాడుతూ బ్యాంక్ మరింత ముందుకు వెళ్లే విధంగా ఖాతాదారుల యొక్క సూచనలు సలహాలు స్వీకరించడం జరిగింది. ఖాతాదారులకు సేవలు అందించడం మా కర్తవ్యం అని అన్నారు. కేవైసీ ఖాతాకు అనుసంధానం చేసుకోవాలని అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బ్యాంకింగ్ అంటే ఆర్థిక భరోసా అని గుర్తు చేశారు. ఖాతాదారులకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. నేటికీ 119 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో సాదిరెడ్డి పల్లిలో ఇండియన్ బ్యాంకు 1983 లో ఏర్పాటు చేయడం జరిగిందని ఏజెన్సీ ప్రాంతంలో 42 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ ప్రాంతంలో ఒకే బ్యాంకు ఉండడం ఖాతాదారులు పెద్ద మొత్తంలో ఉండడం ఈ బ్యాంకు విశేషమని అన్నారు. 42 సంవత్సరాలుగా సేవలందించిన చరిత్ర ఇండియన్ బ్యాంక్ కు ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ సాగర్, సంతోష్, వినయ్, అశోక్, సబ్ స్టాప్ సురేష్, రమేష్, సత్యనారాయణ బ్యాంక్ మిత్రలు, ఖాతా దారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పనుల జాతర ప్రారంభం



**మల్హర్, ఆగస్టు 22(జనంసాక్షి):** గ్రామీణాభివృద్ధి, ఉపాధి, పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'పనుల జాతర 2025' కార్యక్రమాన్ని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు అధికారులు శుక్రవారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో ఉత్సాహంగా ప్రారంభించారు. అన్ని గ్రామాల్లో భూమి పూజ మంజూరు పత్రాలు అందజేసి వనమహోత్సవం ఉపాధి హామీ పథకంలో పాల్గొన్న హక్కుదారులకు, పారిశుధ్య కార్మికులను గుర్తించి సన్మానించారు. ఇందులో భాగంగా తాడిచెర్ల గ్రామపంచాయతీలో మంజూరైన సామూహిక మరుగుదొడ్డి సముదాయాన్ని ఎంజీఎన్ఆర్ఈజీఎస్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లోని వ్యక్తిగత పనులు హార్టికల్చర్ ప్లాంటేషన్, క్యాటిల్ షెడ్స్, గోట్ షెడ్స్, పౌల్ట్రీ ఫామ్స్, పంట పొలాలకు రోడ్డు పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, మాజీ ఎంపీపీ మలహాల్ రావు, ప్రత్యేకధికారి విజయ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపిఓ గిరి హరీష్, ఇసి మంగీలాల్, గ్రామ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాధి హామీ పని

### వందరోజులు పూర్తి చేసినందున సన్మానం



**మహాదేవపూర్ ఆగస్టు 22 (జనంసాక్షి):** మహదేవపూర్ గ్రామ పంచాయతీలో గ్రామప్రజలు వంద రోజులు ఉపాధి హామీ పనులు పూర్తిచేసిన సందర్భంగా లింగాల రామయ్య ను గ్రామపంచాయతీ సిబ్బందిని. సింగల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, డి ఎల్ పివొ వీరభద్రయ్య, ఎపివొ సునిత జాతర కార్యక్రమ ంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహాదేవపూర్ పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి డిఎల్‌పి వీరభద్రయ్య. ఎపిడి మంజుల. ఎపివో సునిత. శాలువతో సన్మాని ంచారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన

- జిల్లా వైద్యాధికారి గోపాలరావు





**ములుగు ప్రతినిధి,ఆగష్టు 22(జనంసాక్షి):** రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జెడి మల్లంపల్లి మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో డెంగ్యూ నిర్ధారణ తెలియగానే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు రామచంద్రపురం గ్రామంలో వెంటనే ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని రాయినిగూడెం వైద్యాధికారిని ఆదేశించడం తో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలు దోమల నిర్మూలన చర్యలు చేపట్టి కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో భాగస్వాములు అయినప్పుడే మలేరియా డెంగ్యూ వ్యాధులను నిర్మూలించ వచ్చునని తెలిపా రు. గ్రామంలో డెంగ్యూ వ్యాధి నిర్ధారణ అయిన విషయాన్ని తెలుసుకొని, జిల్లా కీటక జనిత నియంత్రణ ప్రోగ్రాం అధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మరియు వైద్య సిబ్బందినిని అప్రమత్తం చేసి, గ్రామంలో ఇంటింటి సందర్శన గావించి ఇంటి యజమానులకు దోమల లార్వాలను ప్రత్యక్షంగా చూపించి అట్టి లార్వాలను తొలగిస్తూ, గ్రామ ప్రజలను మలేరియా డెంగు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మూతలు పెట్టుకోవాలని వారానికి ఒకరోజు ఇంటిలోని కంటైనర్లన్నీ శుభ్రపరుచుకుని నీటిని పట్టుకోవాలని ఇంటి చుట్టూ గడ్డి మొక్కలను తొలగించి శుభ్రపరుచుకోవాలని, ఇంటిలోని వాడుకకు నిరుపయోగం ఉన్న కూల ర్లను ఇతర పాత్రలను బోర్ల వేసి ఉంచాలని, అప్పుడే దోమలు పుట్టకుండా ఉంటా యని, అలాగే సాయంత్రం ఐదు కాగానే, ఇంటి తలుపులు, కిటికీలు అన్ని మూసివేయాలని, ప్రతి వ్యక్తి శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను, మస్కిటో కాయిల్స్ ను వాడాలని ఇంటింటి సందర్శనలో ఇంటి యజమానులకు అవగాహన కల్పించారు. డెంగ్యూ నిర్ధారణ అయిన ఇంటిలో మరియు దాని పరిసరాల చుట్టూ 50 ఇండ్లలో పైరిత్రం స్ప్రే చేయడంతో పాటు, నీటి నిల్వలో మరియు మురికి నీటి గుంటలలో టీమో పాస్ ఆంటీ లార్వా మందు ను స్ప్రేను చేసినారు. పెద్ద గా నీటి నిల్వలలో ఆయిల్ బాల్ వేయాలని మరియు మలాతిన్ ను ఫాగింగ్ చేయాలని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కీటక జనిత నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఫీవర్ సర్వే రెగ్యులర్గా చేయాలని ఇంటిని సందర్శించినప్పుడు నీటిలోని లార్వాలను గుర్తించి తొలగించాలని జ్వరముతో బాధపడుతున్న ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి టెస్టులు చేయాలని సిబ్బందికి తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరలో 35 మందికి ఆరోగ్య సేవలు అందించామని అందులో జ్వరంతో బాధపడుతున్న ముగ్గురికి మలేరియా డెంగ్యూ ఆర్ డి టి పరీక్షలు చేయగా నెగిటివ్ వచ్చిందని రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ దుర్గారావు, సబ్ యూనిట్ ఆఫీసర్ సాంబయ్య, పందికుంట ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ మిడ్లేవల్ హెల్త్ ప్రొవైడర్ నందకిషోర్, సూపర్వైజర్ దేవేందర్, ఆరోగ్య కార్యకర్త స్వరూప, పాల్గొన్నారు.

## ఊరూరా ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమం



**పెద్దవంగర ఆగష్టు 22(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర 2025 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకు సంబంధించిన ఈజీఎస్ పనులు పంచాయతీరాజ్‌కు సంబంధించిన పనులను మండల అధికారులు గ్రామ ప్రత్యేక అధికారులతో శంకుస్థాపనలు ప్రారంభోత్స వాలు చేశారు తరువాత గ్రామసభలు నిర్వహించి అట్టి పనులపై ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై వివరించి అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందిని, ఉపాధి హామీ పథకంలో ఎక్కువ పని దినాలు చేసిన కూలీలను మరియు వాచర్లని సన్మానించారువడ్డేకొత్తపల్లి గ్రామంలో డ్రై ఎండ్ కమ్యూనిటీ సోక్ పిట్టును ఎంపిడిఓ బోడేపూడి వేణుమాధవ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య ఉపకేంద్రం హెల్త్ ఆఫీసర్‌రాజుకుమార్, టెక్నికల్ అసిస్టెంట్ సుధగాని యాకయ్య, పంచాయతీ కార్యదర్శి బిర్రు పరమేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎనగందుల హరీష్ ఇతర సంబంధిత అధికారులు పాల్గోన్నారు.

## జిల్లా స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**పరకాల, ఆగస్టు 22 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పానుగంటి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా రుద్రోజు మణింద్రనాథ్ లు నియమితులయ్యారు. శుక్రవారం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నూతన కార్య వర్గాన్ని ఎన్నుకొని, సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. కోశాధికారిగా శ్రీరామోజు సతీష్, ఉపాధ్యాక్షులుగా పరకాలకు చెందిన కందుకూరి రవీందర్, రావులకొలను ప్రసాద్, సహాయ కార్యదర్శిగా శివారపు రాజు, ప్రమాణ స్వీకారం చేశారు. పరకాల మండలం స్వర్ణ కార సంఘం అధ్యక్షులు వంగల కోటేశ్వర్, రాష్ట్ర నాయకులు సిరికొండ శ్రీనివాస చారి, తోగిటి శంకరా చారి, కందుకూరి వేణు, రావులకొలను నర్సింహ మూర్తి, జిల్లా నాయకులు గుగ్గిళ్ళ రాజు, రామన్న, బ్రహ్మం, మోహన్, సత్యంస్వర్ణకార సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

## బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ల పంపిణీ




**రాయపర్తి,ఆగస్టు 22(జనంసాక్షి):** మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమైఖ్య కార్యాలయంలో శుక్రవారం బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి మండల మహిళా సంఘం వీవో అధ్యక్షురాళ్ళకు 60హై జెనిక్ మినరల్ వాటర్ క్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల సురేందర్ రావు, మాచర్ల ప్రభాకర్, ఎండి నయీమ్, మచ్చ రమేష్, ఎపీఎం రవీందర్, అధ్యక్షురాలునీరజ, యాదగిరి, దేవేంద్ర, మునిత, రామారావు, అనిల్ పాల్గొన్నారు.

## భద్రకాళి దేవస్థానం సిబ్బందికి

### తగు సూచనలు చేసిన కార్యనిర్వహణాధికారి



**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 22(జనంసాక్షి):** భద్రకాళి దేవస్థానం కార్యనిర్వహణాధికారి రామల సునీత ఈరోజు దేవాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ దేవాలయము మరియు దేవాలయ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ భక్తుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సూచనలు జారీ చేశారు. అనంతరం దేవాలయ టెండర్ దారులను కూడా పిలిపించి దేవస్థానం నిర్ణయించిన రేట్ల ప్రకారం భక్తులకు విక్రయాలు జరపాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించినట్లయితే దేవాదాయ శాఖ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# భారీ వరదలు తట్టుకోవడానికి అనువుగా స్ట్రాంవాటర్ డ్రైన్ల నిర్మాణం

- స్ట్రాం వాటర్ డ్రైన్ల ఏర్పాటు పై సమీక్షా సమావేశం
- శుభ్ కన్సల్టెన్సీ వారి ఆధ్వర్యం లో దృశ్య మాధ్యమ ప్రదర్శన

**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 22(జనంసాక్షి):** భారీ వరదలు తట్టుకోవడానికి అనువుగా స్ట్రాం వాటర్ డ్రైన్ల నిర్మాణం జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో శుభ్ కన్సల్టెన్సీ వారి ద్వారా స్ట్రాం వాటర్ డ్రైన్ ప్రాథమిక డిజైన్,ఎస్టిమేట్ పై నిర్వహించిన దృశ్య మాధ్యమ ప్రదర్శన కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో భారీ వర్షాల వల్ల నగరం ముంపునకు గురికాకుండా లైన్ విభాగాలైన ఇరిగేషన్, బల్దియా ఇంజ నీరింగ్ అధికారులు శానిటేషన్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, కన్సల్టెంట్ వారు ఏర్పాటు చేసిన దృశ్య మాధ్యమ ప్రదర్శనను తిలకించి మాట్లాడు తూ బల్దియా వ్యాప్తం గా స్ట్రాం వాటర్ డ్రైన్ల ఏర్పాటు తో పాటు బాటిల్ నెక్ ల ఏర్పాటుతో పాటు సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే ప్రాంతాలపై దృష్టి సారించి ప్రాధాన్యత క్రమం లో డ్రైన్ లు ఏర్పాటు చేసే విధంగా



చర్యలు చేపట్టాలని లైన్ అంచనాలు తయారు చేయాలని, సమగ్ర సమాచారం తో అన్ని అంశాలను క్రోడీకరించి తయారు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ఈ మహేందర్, ఎంహెచ్ ఓ డా.రాజేష్, ఈఈలు రవికుమార్, సంతోష్ బాబు, ఇరిగేషన్ ఈ ఈ శంకర్ చౌహాన్, డిఈ లు హర్షవర్ధన్, మధుసూదన్, డిఈలుఏఈలు కన్సల్టెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేయాలి

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,భారత రాష్ట్ర సమితి టిఆర్ఎస్ పార్టీ డిమాండ్
- అంబేద్కర్ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ మెమోరం

**కొత్తగూడ ఆగస్టు 22 (జనంసాక్షి):** మహబూబాద్ జిల్లా కొత్తగూడెం మండలం లోని రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేణు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ఇడంపాక శ్రీశైలంలు మాట్లాడుతూ ఏజెన్సీ ఆదివాసి గిరిజన ప్రాంతమైన కొత్తగూడ, గంగారం ప్రాంతాలు పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా ఉంటూ ఎక్కువగా వర్షాకాలం పంటలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి సకాలంలో సరైన అదునుకు యూరియా అందకపోవడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతూ మనోధైర్యాన్ని కోల్పోతున్నారని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం యూరియా సరఫరా విషయంలో నిర్లక్ష్యం అవలంబించడం సరైనదికాదని వారు విమర్శించారు.సహకార సంస్థల ముందు, ఆగ్రోస్, గ్రోమోర్ షాపుల వద్ద రోజుల తరబడి బారులు తీరి నిలబడ్డ రైతులకు బస్తా యూరియా దొరకని పరిస్థితి నేడు దాపరించిందని వారు అన్నారు. ప్రజా పరిపాలన చేస్తున్నాము అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే సరిపడా యూరియాను పంపిణీ చేసి వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా యూరియా




కోసం పడిగా పులుకాస్తూ ప్రాణాలు కోల్పోతున్న రైతాంగానికి ఆర్థిక ప్యాకేజీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంపిణీ చేసి కుటుంబాలను ఆదుకోవాలని బ్లాక్ లో యూరియాను అమ్మే వ్యాపారుల లైసెన్స్ లను రద్దు చేయాలని వారు అన్నారు. లేదంటే దశలు వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న, బుర్కా బుచ్చి రాములు, గజ్జి సోమన్న, జంగ సధి, సంగి లింగన్న, లక్ష్మయ్య, వెంకటేష్,బి ఆర్ ఎస్ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ, మాజీ సర్పంచ్ అజ్మీర్ రమేష్, ఆవుల రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ గజ్జి కొమురెల్లి, గూగుల్ సురేష్ మాజీ ఉపసర్పంచ్, దానం వెంకన్న, భూపతి తిరుపతి మాజీ సర్పంచ్, బంగారి నరేష్, రామారావు, మోకాళ్ళ వెంకటేష్, కత్తుల కుమారస్వామి, పస్తం ఎల్లయ్య, జిమ్మిడి శ్రీనివాస్, లంకలపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవాల్లో అప్రమత్తతే... శ్రీరామరక్ష !

- ఊరేగింపులు శోభాయాత్రలో విద్యుత్ పట్లా జాగ్రత్త
- ఉత్సవ కమిటీ బాధ్యులు విద్యుత్ శాఖకు సహకరించాలి
- ఎన్పిడిసిఎల్ డిఈవై రాంబాబు

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 22 (జనంసాక్షి) :** నాలుగు రోజుల్లో వినాయక చవితి రానుంది. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విగ్రహాలను ప్రతిష్టించి పూజించేందుకు నిలువెత్తు విగ్రహాలు ఎంపిక చేసుకుంటారు. ఆ విగ్రహాలను తొమ్మిది రోజులు పూజలు అందుకున్న తర్వాత ఉత్సవ మండపాల నుండి నిమజ్జనం చేయడానికి ఊరేగింపుగా తీసుకెళ్తారు. శోభాయాత్రలో అజాగ్రత్త కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.గణపతి ఉత్సవ కమిటీ బాధ్యతలు అప్రమత్తంగా వ్యవహరిస్తే అదే శ్రీరామరక్షగా నిలుస్తుంది. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ డిఈ ఆపరేషన్ వై రాంబాబు జనం సాక్షితో మాట్లాడుతూ గణపతి నవరాత్రిఉత్సవాల్లో నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని విద్యుత్ పట్ల ఏమరపాటుగా ఉండవద్దని, విద్యుత్ సమస్యలు ఉంటే విద్యుత్ సిబ్బందితో మాత్రమే చేయించు కోవాలని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తే ఇతరుల ప్రాణా లకు ప్రమాదం కలుగుతుందని, ఉత్సవ కమిటీ బాధితులు విద్యుత్ అధికారులకు సహకరించాలని అన్నారు. గణపతి విగ్రహాలను ఉత్సవ మండపాలకు గాని, నిమజ్జనానికి గాని తీసుకెళ్లే క్రమంలో రూట్ మ్యాప్ నిర్ణయిం చుకోవాలని, తీగల నుంచి కనీసం మూడు అడుగులకు పైగా దూరం పాటించాల ని అన్నారు.విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే విద్యుత్ సిబ్బందికి ముందస్తుగాసమాచారం అందించి సేవలు పొందాలని అన్నారు.నిమజ్జనానికి చెరువులు, కుంట ల వద్ద అధికారుల సూచనలు పాటిస్తూ వరుస క్రమంలో వెళ్లాలని, నిమజ్జన సమయంలో చీకటి పడితే వేలాడి ఉండే తీగలు కనబడకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నిర్వాహ కులు విద్యుత్ సరఫరా కోసం స్తంభాల పైకి ఎక్కకూడదని, విద్యుత్ సిబ్బంది ద్వారానే కనెక్షన్లు పొందాలని, నాణ్యత ప్రమాణాలు కలిగిన విద్యుత్ వైర్లు, స్విచ్ బోర్డులు వినియో గించాలని, అతుకులతో కూడిన సర్వీసు వైర్లు ఉపయోగిం చవద్దని అన్నారు. మండపాల దగ్గర తగు జాగ్రత్త తీసుకోవా లని, ఎవరికైనా ప్రమాదం సంభవిస్తే వెదురు, ప్లాస్టిక్ లాంటి వస్తువులు ఉపయోగించి రక్షించే ప్రయత్నం చేయాలని అన్నారు. ఊరేగింపులు, శోభాయాత్రలు, మండపాల వద్ద ఎక్కడైనా విద్యుత్ సమస్యలు అంతరాయాలు



ఏర్పడితే 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందిస్తే విద్యుత్ సిబ్బంది నిర్దేశిత సమయంలో సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. విద్యుత్ అధికారులకు ప్రతి ఒక్కరు సహకరించి గణపతి ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏడిఈ ఆపరేషన్ ఘనపూర్ పి రణధీర్ రెడ్డి, టౌన్ ఏఈ ఆపరేషన్ ఘనపూర్ పి శంకర్, శివునిపల్లి సెక్షన్ ఏఈ శివకుమార్, రాజవరం ఏఈ లక్ష్మీనారాయణ, సబ్ ఇంజనీర్ సాధన, హరిత, ఫోర్ మెన్ రాజేందర్, సీనియ ర్ లైన్ ఇన్స్పెక్టర్ రామాచారి, లైన్ ఇన్స్పెక్టర్ లు యాదగిరి, పెద్దిరెడ్డి, కాల్ రామ్,లైన్ మెన్లు వాసం శ్రీధర్, సురేందర్ రెడ్డి, యుగేందర్,అన్వర్ పాష,అల్లం సదన్,యాదగిరి,యుగేందర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి పాఠశాలలో కిశోర రక్ష కార్యక్రమం

- విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించి మందుల పంపిణీ



**చెన్నారావుపేట, ఆగస్టు 22 (జనంసాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర రక్ష కార్యక్రమంను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు శారీరక, మానసిక, ఆరోగ్యం, పౌష్టికాహారం, వ్యక్తిత్వ వికాసం, సురక్షిత ఆహారపు అలవాట్లు వంటి వాటిపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. వివిధ రకాల స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించారు. విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ కిశోర వయస్సులో సరైన జాగ్రత్తలు తీసుకుంటేనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మించవచ్చని సూచించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కె.సంతోష్ కుమార్ మాట్లాడుతూ కిషోర రక్ష కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పలు ఆరోగ్య సంబంధమైన విషయాలపై అవగాహన ఏర్పరచడంతో పాటు రక్త నమునా పరీక్ష, కంటి పరీక్ష, హిమోగ్లోబిన్ పరీక్ష, వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన టెస్టులు నిర్వహించారని తెలిపారు.పాఠశాలలోని 141 మంది విద్యార్థులకు కిషోర రక్ష కార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకట్ రెడ్డి, లింగమూర్తి, రమ, లత, షాహీన్, రాజమణి, అయేషా, రూపావతి, ఉపాధ్యాయులు శశిధర్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్. మొగిలి,జి. సుందర్, కె. మాధవి, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహిద్, క్రాఫ్ట్ టీచర్ ఇందిర పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభం



**నడికూడ,ఆగస్టు22(జనంసాక్షి):** మండలంలోని కంఠాత్మకూరు గ్రామంలో శుక్రవారం రోజున పనుల జాతర పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభించారు.ప్రజలకు ప్రాథమిక వైద్యం అందుబాటులో వుండే విధంగా గ్రామం లో గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు, టీకాలు, బి పి, డయాభేటీస్ తదితర చిరు వ్యాధులకు చికిత్స అందిస్తారని అన్నారు. ప్రజలు వినియోగించు కోవాలాని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, మండల వైద్యాధికారి కే. దివ్య, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జూకల్ ఉన్నత పాఠశాలలో స్కాలర్షిప్ అందజేత

- బయోస్టార్ట్ సంస్థ నుంచి 10 మంది విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం



**చిట్యాల ఆగస్టు 22 (జనంసాక్షి):** పేద రైతు కుటుంబాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు అండగా బయోస్టార్ట్ సంస్థ, గ్రామీణ విద్యకు ప్రాధాన్యతనిస్తూ రూ 25,000 విలువైన స్కాలర్షిప్‌లు అందజేశారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ అధ్యక్షతనపదిమంది ప్రతిభావంతులైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ 2,500 చొప్పున ఈ స్కాలర్షిప్‌లు అందజేశారు .అనంతరం బయో స్టార్ట్ సంస్థ టెరిటరీ మేనేజర్ పిట్ట లక్ష్మణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూవిద్యార్థుల భవిష్యత్తే మా లక్ష్యం.గ్రామీణ విద్యార్థుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుంటాం. విద్య ద్వారానే వెలుగులు ప్రసరించగలవు. ఈ సహాయం చిన్నదే అయినా, మీ భవిష్యత్తు పెద్దదిగా మారాలి అని అన్నారు.ఈకార్యక్రమంలో కంపెనీ డీలర్ రాజు (నటరాజ్ ఏజెన్సీస్ చల్లగరిగే)సంస్థ ప్రతినిధి దేవేందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నూతన పనులకు శంకుస్థాపనలు

- నర్సాపూర్ బోర్, చెరుపల్లి గ్రామాల్లో పనుల జాతర పనులు షురూ



**మంగపేట ఆగస్ట్ 22(జనంసాక్షి):** పనుల జాతర ప్రోగ్రాం నిర్వాహణలో భాగంగా మండలంలోని నర్సాపూర్ బోర్, చెరుపల్లి గ్రామాల్లో రైతు నివాస ప్రాంతంలో మేకల షెడ్డు, పశువుల షెడ్డుల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆ గ్రామాల్లో గ్రామసభను నిర్వహించి ఉపాధి హామీ పనుల్లో అత్యధిక పని దినాలు చేసినటువంటి కూలీని, వికలాంగులకు, గ్రామపంచాయతీ సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్, ఎంపీఓ పొదిళ్ల శ్రీనివాస్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా ఓదెలు



**మల్హర్, ఆగస్టు 22(జనంసాక్షి):** కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా తాడిచర్ల గ్రామానికి చెందిన యాషాడపు ఓదెలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రమైన తాడిచర్ల లో జరిగిన సమావేశంలో మండల కమిటీని ఇంచార్జి కోడూరు లింగయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాషాడపు ఓదెలు, ప్రధాన కార్యదర్శిగా పోతుగంటి రమేష్, ఉపాధ్యక్షులుగా చెన్నూరి దేవదానం, యాషాడపు సతీష్,కోశాధికారిగా చెన్నూరి సంతోష్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతూ కుమ్మరులా ఐక్యతకు, కులస్తుల అందరిని ఏకతాటి మీదికి తీసుకురావడంతో పాటు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా భాద్యుల సహకారంతో మండల కమిటీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భాద్యులు ఇటుకాల రమేష్, కాసర్ల మల్లయ్య పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడి




**ఏటూరునాగారం,ఆగష్టు 22(జనంసాక్షి):** మండల పరిధి లోని రామన్నగూడెం గ్రామంలో బండారి సమ్మయ్య ఇంటి వద్ద పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందగ ఏటూరునాగారం ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 7 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ 2,150 నగదు మరియు పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పేకాటలో దొరికిన 7 మంది కందికట్ల రమేష్, తుమ్మల కృష్ణ, ఆకునూరి వెంకటేశ్వర్లు, పల్నాటి పోషాలు, జేజేల నరేష్, బోట కృష్ణ, బండారి సమ్మయ్య లను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని టీఎస్ జేయూ నేతల పరామర్శ

**చిట్యాల, ఆగస్టు 22( జనంసాక్షి):** మండలం కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బుర్ర చక్రపాణి(ఆంధ్రప్రభ) బుర్ర దేవేందర్(హెూంగార్డ్) తండ్రి బుర్ర రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు కాగా శుక్రవారం టిఎస్జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ పావుశెట్టి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మట రవీందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి క్యాతం వెంకటేశ్వర్లు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ సంతాపం తెలిపారు.

## పెద్దిని విమర్శించే హక్కు అధికార పార్టీ నాయకులకు లేదు...

- రైతుల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులకు రైతుల సమస్యల పట్ల బాధ్యత లేదా
- బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్

**చెన్నారావుపేట, ఆగస్టు 22(జనంసాక్షి):** రైతులకు సరిపడా యూరియా అందించలేని అసమర్థులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులకు లేదని బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నర్సంపేట నియోజకవర్గ రైతుల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు రైతుల యూరియా కష్టాల పైన నిర్లక్ష్యం వహిస్తే బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి రైతుల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుంటే అవగాహన లేదని మాట్లాడటం అధికార పార్టీ నాయకుల అజ్ఞానానికి నిదర్శనం అన్నారు.నర్సంపేట నియోజకవర్గంలోని రైతులు గత నెల రోజులుగా తమ కుటుంబాలతో సహా పిల్లలు, వృద్ధులు కలిసి గంటల తరబడి సొసైటీ గోదాముల వద్ద క్యూ లైన్ లలో నిలబడి యూరియా బస్తాల కోసం ఎదురు చూస్తుంటే కనీసం వారికి యూరియా బస్తాలు ఇప్పించలేని అవివేకులన్నారు.రాష్ట్రానికి, జిల్లాకు, నర్సంపేట నియోజకవర్గానికి ఎంత యూరియా అవసరమో ముందస్తుగా ప్రణాళికలు వేయని అసమర్థులు. అంతేకాక ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతూ తిరగడం రైతుల దురదృష్టమో... వారు చేసుకున్న పాపమో అని ఆవేదన వ్యక్తం చేశారు .యూరియా కొరత ఉందని మీ ముఖ్యమంత్రి, మీమంత్రులు, మీ ఎమ్మెల్యేలే ఒకవైపు చెప్పుకుంటూ



తిరుగుతున్నారని రాష్ట్రంలోని రైతులంతా రోడ్లమీద రాస్తారో కోలు, ధర్నాలు చేస్తుంటే రైతులకు అండగా ఉండాల్సి న అధికార పార్టీ నాయకులు రైతులను అవమానిస్తూ మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందన్నారు.గత పది సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడు రాష్ట్రానికి ఎంత యూరియా అవసరం రాష్ట్రంలో ఎంత విస్తీర్ణం సాగులో ఉన్నది ముందే ప్రణాళికలు వేసి రైతులకు ఎలాంటి కష్టాలు లేకుండా యూరియా అందించారన్నారు. ఆనాడు రైతులకులేని యూరియా కష్టాలు ఈరోజు ఎందుకు వస్తున్నాయని దీనికి మీ అసమర్థతే కారణం అని విమర్శించారు.అధికారంలో ఉన్న లేకున్నా పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గంలో నిత్యం రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యత గల ప్రతిపక్ష నాయకునిగా ప్రజల సమస్యలపై నిత్యం పోరాడుతూనే ఉంటాడన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం రైతుల కోసం సుదర్శన్ రెడ్డి చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు, వ్యవసాయ యాంత్రికరణ పథకం, పాకాల ప్రాజెక్టు, మెడికల్ కళాశాల, రైతులకు పంట నష్టపరిహారం, సాగు, తాగునీరు అందించి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశార న్నారు.రాష్ట్రంలోని రైతులు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెడితే యూరియా తెప్పించడం చేతకాక కేంద్రం పైన నెట్టి వేసి తప్పించుకు తిరగడం న్యాయమా అని ప్రశ్నించారు.ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులకు రైతుల సమస్యల పట్ల కనీస బాధ్యత లేకుండా వ్యవహరించడం పద్ధతిగా లేదన్నారు. ఇకనైనా తమ అధికార పార్టీ బలాన్ని ఉపయోగించుకుని సరిపడాబస్తాలను తెప్పించి క్యూ లైన్ లలో నిలబడకుండా రైతులకు అందించాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు మైక్ సెట్ బహుకరించిన పూర్వ విద్యార్థులు

- ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులందరూ కలిసి విద్యార్థులకు మైక్ సెట్ బహుకరణ
- పాఠశాలకు మైక్ సెట్ ను బహుకరించిన పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు
- జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం భాగ్యలక్ష్మి



**ములుగు/వెంకటాపూర్, ఆగస్ట్22(జనంసాక్షి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు మైక్ సెట్ లేక ప్లేర్ చేయడానికి,ఇతర ప్రోగ్రామ్స్ కు ఇబ్బంది అవుతుందని తెలుసుకున్న గ్రామ పూర్వ విద్యార్థులు,పెద్దలు సహకరించి విద్యార్థులకు మైక్ సెట్ ను బహుకరించడం జరిగింది. జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులు,పెద్దలు తలో చేయి వేసుకొని పాఠశాల విద్యార్థులకు మైక్ సెట్ ను బహుకరించడం జరిగింది. గ్రామ పెద్దలు,గ్రామ



అధికారుల సమక్షంలో మైక్ సెట్ను లాంచ్ చేసి ఓపెన్ చేయడం జరిగింది.విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి గ్రామ పెద్దలు అయిన పూర్వ విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తపరిచారు.గ్రామ పెద్దలు మందల చిన్న వెంకటరమణ రెడ్డి, మందల ప్రభాకర్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు,గ్రామ అగ్రికల్చర్ అధికారి మహి పవన్,గ్రామ ప్రజలు,విద్యార్థుల తల్లితండ్రుల సమక్షం లో మైక్ సెట్ ను ఓపెన్ చేసి మొదట విద్యార్థుల ద్వారా సంస్కృతిక నృత్యాలు చేయించారు.అనంతరం పాఠశాల హెచ్ఎం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను తమ సమస్యగా భావించిన గ్రామ పూర్వ విద్యార్థులైనా పెద్దలందరికీ కూడా పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.సహకరించిన దాతల పేర్లు అందరివి కూడా స్కూల్ నోటీసు బోర్డులో నిత్యం ఉండేలా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

- సిఐ అబ్బయ్య

**బచ్చన్నపేట ఆగస్టు 22 (జనంసాక్షి):** ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని పర్మిషన్ కోసం ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని నర్మెట సీఐ అబ్బయ్య అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై హమీద్ తో కలిసి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమ నిబంధనలను తెలిపారు.గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే అనిప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్దేశించిన సమయనికి నిమర్జనం పూర్తి చేయాలి గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలని గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలని సూచించారు.రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియో గించాలి డి.జే లు ఏర్పాటు చేయకూడదని గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన ను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్ల ను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమి ంచాలితెలిపారు.గణేష్



మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవి ంచినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేసుకోవాలి గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసం గాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం పోలీసు తనిఖీలకు సహక రించాలి, పాయింట్ బుక్ ఏర్పటు చేసుకోవాలి మండపాల వద్ద ఏదైనా అను మానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వ్యక్తులు కనిపిం చినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లు, వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబం ధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందిం చలని సూచిం చారు

## ఉద్యమ నాయకునికి ఆర్థిక సహాయం



**మహా ముత్తారం ఆగస్టు 22వ(జనంసాక్షి):** ఉద్యమ నాయకునికి ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం మండలంలోనిమాదారం గ్రామానికి చెందిన ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు బచ్చల ఎర్రయ్య ఆర్థిక స్తోమత లేక తనకు వచ్చిన వ్యాధితో మంచం పట్టి విషయాన్ని తెలుసుకుని వైద్య ఖర్చుల నిమిత్తం.గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల కాటారం (బాలురు) భూపాల్ పల్లి జిల్లా బోధనేతర (నాన్ టీచింగ్) ఉద్యోగులు మన నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగి బచ్చల సారక్క(స్వరూప) భర్త బచ్చల ఎర్రయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అందజేసిన వారిలో టీజీ ట్రైబ యూనియన్ భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు జక్కు వీరన్న, గిరిజన గురుకులం నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బీసుల శ్రీనివాస్, అల్లం మల్లయ్య, బీ బాపూజీ,సత్యనారాయణ, పాల్గొన్నారు.

## చైతన్య యూత్‌కు గణేష్

### విగ్రహం ఇప్పించిన పోతుల శ్రీధర్ రెడ్డి

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 22 (జనంసాక్షి) :** మండలంలోని కొత్తపల్లి చైతన్య యూత్ ఆధ్వర్యంలో బస్టాండ్ దగ్గర గణేష్ విగ్రహాన్ని గత15 సంవత్సరాలు గా యూత్ సభ్యులు పెట్టి ఉత్సవ జరుపుతున్నారు. 16వ సంవత్సరం బస్టాండ్ దగ్గర చైతన్య యూత్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక ఉత్స వాలకు ఈ సంవత్సరం విగ్రహం దాత పోతుల శ్రీధర్ రెడ్డి తన మంచి మనసుతో సొంతంగా 15,116 రూపా యలతో గణేష్ దేవుని విగ్రహం ఇప్పించడం జరిగింది.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ మా గ్రామం నుంచి చాలామంది దాతలు హైదరాబాదు లో ఉన్నటువంటి దాతలు వేరే దేశాల్లో ఉన్నటువంటి దాతలు పెద్దవారు, మా గ్రామంలో ఉన్నటువంటి పెద్ద లు, దాతలు మాయూత్ కు వారందరి సహాయ సహ కారాలుఇస్తూ మమ్మల్ని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం మేము మా గణేష్ దేవుని మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం కూడా జరిపిస్తామని తెలి పారు .మాకుసహ కరిస్తున్న దాత పోతుల శ్రీధర్ రెడ్డికి, దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండపం సభ్యు లు మరబోయిన దశరథ, ముక్కెర యకరాజు, చెవుల రాకేష్, బూర్ ప్రవీణ్, పులిగిల్ల రవీందర్, బాబు, బూర్ శేఖర్, మారబోయిన యాకరాజు, రొయ్యల సంపత్, వెలకంటి మహేష్, వడ్లకొండ రమేష్, మరబోయిన రమేష్, గట్టు కిషోర్, బూర్ మధుకర్, బూర్ గణేష్, రంగు రమేష్, గట్టు అశోక్,చలోజ్ రామచంద్ర చారిపాల్గొన్నారు.

## అక్షర అగ్ని కణం షోయబుల్లాఖాన్



**కొత్తగూడ ఆగస్టు 22 (జనంసాక్షి):** తెలంగాణ మట్టిబిడ్డ, ప్రజల కోసం పనిచేసిన దేశభక్త జర్నలిస్టు,అక్షర అగ్ని కణం, షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టీయూడబ్ల్యూజే) ఐజేయు కొత్తగూడ మండల కమిటీ శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో ఘనంగా నివాళి అర్పించింది.నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా జర్నలిజానికి అంకితమైన షోయబుల్లాఖాన్ పోరాట పటిమ నేటి తరం జర్నలిస్టులకు స్ఫూర్తి దాయకమని టీయూడబ్ల్యూజే (ఐజేయూ)అధ్యక్షుడు ఎస్.కె.సల్మాన్ పాషా కొనియాడారు.నిజాం నావాబు ప్రజాకంటక పనులను వార్తల రూపంలో లోకానికి చాటిచెప్పిన షోయబుల్లాఖాన్ తన ప్రాంత విముక్తి కోసం కంకణబద్ధుడై పనిచేశారని, అందుకే తెలంగాణ సమాజం ఆయనను నిరంతరం గుర్తుచేసుకుంటూనే ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా నాయకులు జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయకుమార్, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్,నరేష్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, చాపల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## డిజిటల్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా ఎడమ శంకర్



**స్టేషన్ ఘన్పూర్, జూలై 22 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలో జరిగిన డిజిటల్ మీడియా సమావేశంలో డిజిటల్ మీడియా జనగామ జిల్లా అధ్యక్షుడిగా స్టేషన్ ఘన్పూర్ మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన ఎడమ శంకర్ యాదవ్ ఎన్నిక కావడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఎడమ శంకర్ మాట్లా డుతూ డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.హక్కుల సాధనకై ఐక్యంగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. సోషల్ మీడియాను రాజకీయ పార్టీల నాయకులు తన స్వార్థం కోసం వాడుకుంటూ నిజాయితీగా ప్రజల కోసం పనిచేస్తున్న వారిని అనవసరంగా టార్గెట్ చేస్తున్నారని అన్నారు. తనకి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యుగంధర్ తలసీల, సీనియర్ నాయకుడు సాధన రాజయ్య, షాన్ పాష, రాష్ట్ర, జిల్లా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలల్లో విధుల్లో చేరిన పీజీహెచ్‌ఎంలు




**మంగపేట ఆగస్ట్ 22(జనంసాక్షి):** మండలంలోని జెడ్పి పాఠశాలలైన తిమ్మంపేట, నరసింహసాగర్, రాజుపేట, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పీజీహెచ్ఎం స్థానాల్లో నూతనంగా ఇటీవల పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు శుక్రవారం ఆయా పాఠశాలల్లో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో జిహెచ్ఎంఏ ములుగు జిల్లా కమిటీ వారు పదోన్నతులపై వచ్చిన పీజీహెచ్ఎం లను మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పొదెం మేనక, కమలాపురం జెడ్పి పాఠశాల పిజిహెచ్ఎం గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన మంగపేట మండలం పట్టణానికి సుదూర ప్రాంతంగా ఉన్నప్పటికీ మంచి విద్యా ప్రమాణాలకు నిలయమని ఇక్కడ విద్యార్థులకు సేవ చేసే అవకాశం రావడం ఎంతో గొప్ప అని వారన్నారు. ఇలాంటి మండలంలో మరింత నూతన ఉత్సాహంతో పనిచేస్తూ విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని నూతన పిజిహెచ్ఎంలను వారు కోరారు. కార్యక్రమంలో నూతన పీజీహెచ్ఎంలు బిక్షం, సూర్యనారాయణ, శ్రీలక్ష్మి లు, కస్తూరిబా బాలికల విద్యానిలయం స్పెషల్ ఆఫీసర్ పాయం భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు బోనోతు బాలాజీ, పెనక సత్యనారాయణ, నాగేశ్వర్ రావు తెలిపారు.

## మంత్రికి వినతి పత్రం

### అందచేసిన కుమ్మర సంఘం నాయకులు



**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 22(జనంసాక్షి):** కుమ్మరి కులస్తులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న 100కోట్లతో ఫెడరేషన్ పునరుద్ధరించి పాలకమండల్ని నియమించాలి, ప్రతి జిల్లాకు రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించి వృత్తి శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలి, కుమ్మరి వృత్తిదారులను గుర్తించి 500 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇవ్వాలి, వృత్తిపై జీవనం సాగిస్తున్న వృత్తిదారులకు గ్రామకంఠంలో 500 గజాల స్థలం కేటాయించాలి, 50 సంవత్సరాలు నిండిన ప్రతి కుమ్మరి కులస్తునికి పింఛన్లు ఇవ్వాలి, ప్రతి నియోజకవర్గంలో కుమ్మర్ల ఆత్మగౌరవ భవనం నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవునూరి రామ్మూర్తి ప్రజాపతి, నాంపల్లి ప్రభాకర్ ప్రజాపతి ,జిల్లా ఉపాధ్యక్షులు పాలరుగా నాగరాజు ప్రజాపతి,కందికొండ మోహన్ ప్రజాపతి పాల్గొన్నారు.

## జనగామ మండలంలో

### ఉన్న గ్రామాలకు సాగు నీరు విడుదల

- మార్కెట్ చైర్మన్ శివరాజ్



**జనగామ (ప్రతినిధి, ఆగస్టు 22(జనంసాక్షి):** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచన మేరకు బొమ్మకూర్ రిజర్వాయర్ నుండి జనగామ మండలం లో ఉన్న గ్రామాలకు అధికారులతో కలిసి సాగు నీరు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ జనగామ మండలం లో ఉన్న అన్ని గ్రామాలకు కెనాల్ కాల్వల ద్వారా వచ్చే నీరు ప్రతి గ్రామ రైతులు క్రమ క్రమంగా నీటిని వాడుకోవాలని మరియు నీరుని వృధా చేయకుండా చూడాలి రైతులను కోరిన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఏఈ కమలాకర్,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బనోత్ బన్సి నాయక్,మాజీ ఎంపీటీసీ తుపాకుల రాములు, ఓబుల్ కేశ్వపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పిడుగు రమేష్,నికిల్, జయరాం ,రమేష్,శ్రీను,నాయకులు బియ్య బీరయ్య, వాటర్ మాన్ కొమురెల్లి, మరియు రైతులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఇంటింటికి మొక్కల పంపిణీ



**గణపురం, ఆగస్టు 22 (జనంసాక్షి):** గణపురం మండల కేంద్రంలో శుక్రవారం ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు ఉపాధి హామీ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీ నుండి పెంచిన మొక్కలను పంపించేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి విజేందర్ మాట్లాడుతూ నర్సరీలో పెంచిన పూల మొక్కలు. పండ్ల మొక్కలు ఇంటింటికి ఐదు చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మొక్కలు ఇండ్లలో నాటుకొని కాపాడుకోవాలన్నారు.చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. చెట్లు పెంచడం వల్ల వర్షాలు సంవృద్ధిగా పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి పాల్గొన్నారు.

## సోమేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన



**పాలకుర్తి, ఆగస్టు 22 (జనంసాక్షి):** సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా చివరి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఆలయ అర్చకుడు మత్తగజం నాగరాజు ఆధ్వర్యంలో లక్ష గాజులతో చండి చండీక అమ్మవారికి విశేషాలంకరణ భక్తులను ఆకట్టుకుంది, చండీక అమ్మవారి వారికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ అర్చన నిర్వహించారు.స్వామి వారికి లక్ష బిల్వార్చ న, రుద్రహవనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, అర్చకులు, దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, పాల్గొన్నారు.

## ఉపాధిహామిలో పనుల జాతర

**పెంచికల్ పేట్ ఆగస్టు 22,(జనంసాక్షి):** మండలంలోని మహాత్మా గాంధీ ఉపాధిహామీ పథకంలో, కొత్తపనులకు, గుర్తిస్తూ, అర్హులైనా లబ్ధిదారులకు, పశువుల, మేకల కొట్టాలు, కోళ్ల షెడ్డులకు శుక్రవారం రోజున, స్పెషల్ ఆఫీసర్, ప్రభాకర్, ఎంపీడీఓ, ఆల్బర్ట్, ఆధ్వర్యంలో భూమిపూజా చేయడం జరిగిందని, అన్నారు. ఈ కార్యక్రమం లో, ఏ. పీఓ, సతీష్,ఈ. సి, టీ. ఏలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ నాయకులతో జిఎం సమీక్ష సమావేశం



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా సింగరేణి జిఎం శ్రీనివాస్ తన కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని యూనియన్ నాయకులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన సింగరేణి వ్యాప్తంగా నిర్వహించే అతిపెద్ద 55వ వార్షిక రక్షణ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ప్రగతి మైదానంలో నిర్వహించడం జరుగుతుందని,ఇట్టి కార్యక్రమాన్ని యూనియన్ నాయకులు అందరూ దిగ్విజయం చేయవలసిందిగా కోరారు.వేడుకలలో రక్షణ పోటీలలో గెలుపొందిన గనుల అధికారులకు,ఉద్యోగులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు.రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించడంలో సింగరేణి ముందు ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం సత్యనారాయణ,గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా,ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్,ఇన్చార్జి డీజీఎం పర్సనల్ రాజేశ్వర్,సీనియర్ పిఓ కాంతారావు, ఏఐటీయూసీ నాయకులు కొమరయ్య,ప్రసాద్ రెడ్డి,ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ శంకర్ రావు,టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, సిఐటియు బ్రాంచ్ ప్రెసిడెంటు బాలాజీ,బిఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, హెచ్ఎంఎస్ బ్రాంచ్ సెక్రటరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను రైతులు

### సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నల్లబెల్లి, ఆగస్ట్ 22 (జనంసాక్షి):** ఉపాధి హామీ పనులను రైతుల సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండైల్ పల్లె గ్రామంలో ఉపాధి హామీ పథకంలో మంజూరైన గొర్రెల షెడ్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి మాధవ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు, సన్న చిన్నకారు రైతులకు పని కల్పించాలనే ఉద్దేశంతో 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ పథకాన్ని ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి మాలోత్ రమేష్, తహసిల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో రవి, ఏపీవో వెంకట్ నారాయణ, ఎంఈఓ అనురాధ, మండల నాయకులు కొమరారెడ్డి, వైనాల అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

- టేకుమట్ల బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజ్ గౌడ్

**టేకుమట్ల ఆగస్టు 22 (జనంసాక్షి):** బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం శోచనీయమని, బిజెపి నాయకుల అక్రమ అరెస్టులతో భయపడేది లేదని బిజెపి టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజ్ గౌడ్ అన్నారు. శుక్రవారం సేవ్ హైదరాబాద్..చలో సచివాలయం కార్యక్రమం సందర్భంగా టేకుమట్ల మండలంలోని బిజెపి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడాతు. రాష్ట్రంలో కొన్ని వర్గాల వారు మార్వాడీ గో బ్యాక్ అనే కృత్రిమ ఉద్యమంతో తెలంగాణలో అశాంతికి తెరలేపుతూ..దుశ్చర్యలకు పాల్పడుతున్న వర్గాలను వదిలిపెట్టి..బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవకు ప్రాంతీయతత్వం అంటగట్టి, బతుకుదెరువు కోసం రాష్ట్రానికి వచ్చి, ఇక్కడి సమాజంతో కలిసిమెలిసి జీవిస్తున్న మార్వాడీలపై కొన్ని వర్గాలు ముఖ్యంగా హిందూ వ్యతిరేక భావాజాలం కలిగిన శక్తులు, కమ్యూనిస్టు భావాజాలం కలిగిన వారు, ప్రాంతీయతత్వం లేకపోతే పబ్బం గడవని బిఆర్ఎస్ లాంటి ప్రాంతీయ పార్టీలు దేశాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. పది రోజుల క్రితం హైద్రాబాదులో మహబూబ్ నగర్ కు చెందిన కట్టెల వ్యాపారి మూలంగా తమ వ్యాపారం సరిగా జరగట్లేదని నలుగురు ముస్లింలు ఆ మహబూబ్ నగర్ కు చెందిన వ్యక్తిని హత్య చేశారన్నారు. ఆ హత్యను కప్పిపుచ్చుకోవడానికి మార్వాడీ గో బ్యాక్ అనే కృత్రిమ ఉద్యమానికి శ్రీకారం చూడుతున్న ఈ హిందూ ద్రోహులు " ముస్లిం గో బ్యాక్" అంటూ ఉద్యమాన్ని ఎందుకు చేయట్లేదని నాగరాజ్ గౌడ్ ప్రశ్నించారు. ఈ హిందూ ద్రోహులు, ప్రాంతీయ వాదులు ఎప్పుడు కూడా " రోహింగ్యా గో బ్యాక్ " " బంగ్లాదేశీ గో బ్యాక్ " అంటూ ఉద్యమాలు ఎందుకు చేయట్లేదని నిలదీశారు. దేశభక్తులైన మార్వాడీలను గో బ్యాక్ అంటున్నారంటే వాళ్ల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. దేశం అందరిదని, ఎవరైనా ఎక్కడైనా జీవనం కొనసాగించవచ్చున్నారు.

వ్యాపారాలు పెట్టుకోవచ్చని, బతు కుదెరువు చూసుకోవచ్చని, అది రాజ్యాంగం కల్పించిన హక్కుని, టేకుమట్ల మండలంలో బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడి ప్రజలతో కలిసిమెలిసి జీవనం కొనసాగిస్తున్న వారికి బిజెపి పార్టీ అండగా ఉం టుందని హామీనిచ్చారు. అరెస్ట్ అయిన లో బిజెపి మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్‌తో పాటు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గాజుల అజయ్, మండల నాయకులు చిలుక ప్రణీత్, దానవేణి చిన్నకుమార్ పాల్గొన్నారు.

## గణపురంలో ఘనంగా పనుల జాతర

- ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**గణపురం, ఆగస్టు 22 (జనంసాక్షి) :** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎల్ భాస్కర్ అన్నారు. గణపురంలో ఘనం గా పనుల జాతర కార్యక్రమం ప్రారంభం కాగా ఉపాధి హామీ పథకంలో భాగంగా శుక్రవారం పనుల జాతర కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎల్ భాస్కర్ ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామస్థులకు ఉపాధి హామీ జాతరపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఇంటింటికి ఇంకుడు గుంత. మరుగుదొడ్డి. చెట్లు నాటాలాన్నారు. రైతులకు బర్ల షెడ్డు. కోళ్ల షెడ్డు. నిర్మించుకోవాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠ శాలలో వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. ఇంకుడు గుంతలకు ముగ్గులు పోశారు. అనంతరం ఉపాధి హామీ కూలి నారగాని లింగమూర్తి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్. డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్. ఇంచార్జ్ ఏపీవో రాజు. కార్యదర్శి విజేందర్. హేమంత్. రాజు. టి ఏ లు సంపత్. శ్రావణ్ కుమార్. నవ్య. రాజశ్రీ. ఫీల్డ్అసిస్టెంట్ దూలం శ్రీదేవి. మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య. ఎంబికే బాబా. సి.ఎలు పాల్గొన్నారు.

## గోశాలలో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు



**నిర్మల్ రూరల్,ఆగస్టు 22 (జనంసాక్షి):** పొలాల అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ గండి రామన్న దత్త సాయి బాబా ఆలయంలోని గోశాలలో శుక్రవారం సాయి దీక్ష సేవాసమితి ఆధ్వర్యంలో పొలాల అమావాస్య పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోశాలలో గోవులను అలంకరించి,శ్రీకృష్ణ భగవాన్ నుని కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పిండి పదార్థాలతో నైవేద్యాలు చేసి గోవులకు తినిపించారు.ఈ సందర్భంగా సాయి దీక్ష సేవ సమితి అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అన్నదాతకు సాగులో తోడుండే మూగజీవాలను కొలిచే పొలాల అమావాస్యను గోశాలలో నిర్వహించినట్లు తెలిపారు. ముక్కోటి దేవతలు కొలువైన గోవులను ప్రతి ఒక్కరు పూజించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, ఉప్పుల నందు,పూదరి నరహరి,అజయ్ కుమార్, తుపాకుల శ్రీనివాస్, నారాయణరెడ్డి,గోవర్ధన్, సాతర్ల శ్రీనివాస్,రాజ్ మాస్టర్,శంకర్,ఆలయ పూజారులు ఆనంద్ రావు, గౌతమ్,నారాయణ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వల్లనే యూరియా కొరత



**పెద్దవంగర ఆగష్టు 22(జనంసాక్షి):** పెద్దవంగర మండల యువ జన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆవుల మహేష్ శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం నుంచి గెలిచిన బిజెపి పార్టీ 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్న తెలంగాణ రైతులు యూరియా కోసం హరి గోశలు పడుతుంటే మీ కండ్లకు కనబడటం లేదా...? అని ప్రశ్ని ంచారు మంగళవారం పార్లమెంట్ ఆవరణంలో తెలంగాణ కాం గ్రెస్ ఎంపీలు ధర్నా ఆందోళన చేస్తున్న 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా తక్షణమే సరఫరా చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు వెంటనే తెలంగాణ యూరియా కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే ఆరోగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసిన మైనార్టీ నాయకులు..



**లక్షెట్టిపేట ఆగస్టు 22 (జనంసాక్షి):** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం కుదుటపడి మళ్లీ ప్రజల్లోకి రావాలని పట్టణ అధ్యక్షులు ఎండి. ఆరిఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం నమాజు అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాలికి గాయంతో శాస్త్ర చికిత్స చేసుకున్న ఎమ్మెల్యే విశ్రాంతి తీసుకుంటున్న తరుణంలో త్వరగా కోలుకొని ప్రజల్లో రావాలని కోరారు... రాష్ట్రంలో ఎక్కడ లేనటువంటి అభివృద్ధి పనులను మంచిర్యాల నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే అల్లా దీవెనలతో త్వరగా కోలుకొని ప్రజల్లోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి. ఆరిఫ్, మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ, నాయకులు సయ్యద్ హాజీ, సజ్జు, తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు..

## నేడు విద్యుత్ సరఫరకు అంతరాయం

**కాసిపేట ఆగస్టు 22 (జనంసాక్షి):** కాసిపేట మండలంలోని కొండాపూర్ సబ్ స్టేషన్ 33/11 కేవీ లో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం10 గంటల నుండి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరకు అంతరాయం ఏర్పడుతుందని మండలంలోని ప్రజలు సహకరించాలని ఏఈ స్వర్ణలత తెలిపారు.

# గూడూరులో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

- గూడూరు బస్టాండులో ప్రాంగణంలో సిసి రోడ్లు వేయాలని, యాత్ర బృందం నాట్లు వేసి,నిరసన వ్యక్తం
- 5వ,రోజు గూడూరు మండలానికి చేరుకున్న విద్యార్థి పోరు గర్జన జీపు యాత్ర
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతి బసు కార్యదర్శి పట్ల మధు



**గూడూరు,ఆగస్టు22(జనంసాక్షి):** గూడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతి బసు,కార్యదర్శి గంధసిరి పట్ల మధు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థి పోరు గర్జన జిపూయాత్ర 5వ రోజు గూడూరు మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకత్వం గూడూరు బస్టాండ్ పరిశీలించి,సిసి రోడ్లు వేయాలని నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకులు మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలను, ప్రభుత్వ పాఠశాలలను,జూనియర్ కళాశాల విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలుగా కావస్తున్న,తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని విమర్శించారు. గూడూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలలో వర్షం వస్తే నీటితో నిండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలలో మొరం పోపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాత్ర బృందం సభ్యులు ఎండి అమీర్,గుండ్ల రాకేష్,ఉదయ్, ఆకాష్,మహేష్,సమీర్,అజిత్,శృతి, యాకన్న,తదితరులు పాల్గొన్నారు

## పశువుల పాకలకు భూమి పూజ

### కార్యక్రమాలు ప్రారంభోత్సవం



**లక్షెట్టిపేట ఆగస్టు 22 (జనంసాక్షి):** లక్షటిపేట్ మండలంలో శుక్రవారం ఎల్లారం, తిమ్మాపూర్, బలరావుపేట్, వెంకట్రావుపేట గ్రామలల్లో పశువుల పాకా భూమి పూజ, పశువుల పాకలను ప్రారంబోత్సవ కార్యక్రమలు చెప్పట్టి లబ్దిదారులు కు చెక్కులు పంపిణీ చేసి, అదేవిదంగా జెండా వెంకటపూర్ లో అంగన్వాడీ పాఠశాల కు భూమి పూజ నిర్వహించి పోత పల్లి పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభించిన ఆర్ టి ఏ మెంబర్ అంకతి శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామన అభివృద్ధి పనులు జరుగుతాయి గడప గడపకు సంక్షేమ పథకాలు వస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆరిఫ్ స్థానిక ఎంపీడీఓ సరోజ, పార్టీ అధ్యక్షులు పింగళి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమెల రాజు, ముత్తే సుధాకర్, పార్టీ ఉప అధ్యక్షులు కందుల మోహన్, ఎల్తాపు రాము, చిన్నయ్య, ఆయా గ్రామల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన టి ఎమ్మార్పీఎస్ నాయకులు



**భీమదేవరపల్లి ఆగస్టు 22(జనంసాక్షి) :** భీమదేవరపల్లి మండల ముల్కనూరు పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎం.రాజును టి ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఉప అధ్యక్షులు అంబాల చక్రపాణి సమ్మక్క సారక్క మాజీ చైర్మన్ మాడుగుల అశోక్ శుక్రవారం పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి,స్వీట్లు పంచుతూ శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. మండలంలో శాంతి భద్రతలను పరిక్షించాలని కోరారు.

## గ్రామాల్లో అంగరంగ వైభవంగా పోలాల అమావాస్య



**సారంగాపూర్,ఆగస్టు22(జనంసాక్షి):** వ్యవసాయ సాగులో తోడుండే మూగజీవాలను కొలిచే పొలాల అమావాస్యను శుక్రవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. పూల దండలు, గజ్జెలు, కొత్త కన్నాలతో బసవ న్నలకు ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలను సమర్పించారు. ఎడ్లతో దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించి మొక్కులు చెల్లించారు.

## బ్యాంకు ఖాతాలను రీ కేవైసి చేసుకోవాలి

**నస్పూర్(జనంసాక్షి):** తెలంగాణ గ్రామీణ బ్యాంకు సీతారాం పల్లి శాఖ ఖాతా దారులందరు భారతీయ రిజర్వు బ్యాంకు నిబంధనల ప్రకారం తమ యొక్క ఖాతాలను "రీ కేవైసీ" చేసుకొనవలసి ఉంటుందని శాఖ నిర్వహణ అధికారి జి.నరసింహస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందుకోసం గాను ఖాతాదారులు తమ యొక్క ఆధార్ కార్డును,పాన్ కార్డును,ఫోన్ నెంబరును బ్యాంకు శాఖలో ఇవ్వడం వలన ఖాతాకు వాటిని అనుసంధానం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇలా చేసుకోవడం వల్ల ఖాతా నిర్వహణ సులభం అవుతుందని అలాగే ఖాతాదారులకు తెలియజేయవలసిన ఏ విదమైన సమాచారం ఆయినా సరియైన చిరునామాకు తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే తెలంగాణ గ్రామీణ బ్యాంకు యొక్క మిగతా శాఖల ఖాతాదారులు అందరు కూడా రికేవైసీ చేసుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణా రాష్ట్ర ప్రిన్సిపల్ ఎకౌంటెంట్ జనరల్



**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 22(జనంసాక్షి):** ఈ రోజు దేవాలయమును తెలంగాణా రాష్ట్ర ప్రిన్సిపల్ ఎకౌంటెంట్ జనరల్ చందా పండిట్, ఐ.ఏ ఏ. ఎస్‌లి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన చందా పండిట్ గారికి ఆలయ ఈఓ రామల సునీత ఘనస్వాతం పలికారు. పూజానంతరం చందా పండిట్ గారికి అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త శ్రీ అనంతుల శ్రీనివాసరావు, తహశీల్దార్ రవీందర్, దేవాలయ పర్యవేక్షకులు శ్రీ జి. క్రాంతికుమార్ తదితరులున్నారు. ఈ రోజు శ్రావణ మాసం చివరి శుక్రవారం కూడా కావడంతో భక్తులు దేవాలయమునకు పోటెత్తారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు



**నెరడిగొండ ఆగస్టు22 (జనంసాక్షి):** అక్రమంగా ఇసుక,కలప తరలించే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని ఎఫ్ఆర్ఓ గంటల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రోజున రాత్రి సిరికొండ మండలంలోని రిమ్మ అటవీ ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గస్తీలో ఉన్న ఆదిలాబాద్ ఫారెస్ట్ టాస్క్ ఫోర్స్ అధికారులు,సిరికొండ ఫారెస్ట్ సిబ్బంది కలిసి మాటు వేసి రిమ్మ గ్రామ సమీప అటవీ ప్రాంతంలో పట్టుకున్నారని,వాటిని జప్తు చేసి సిరికొండ కార్యాలయం కి తీసుకోచ్చి నిందితులపై చట్ట ప్రకారంగా కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్ఓ గంటల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అక్రమంగా ఇసుక,కలప తరించే వారిపై చట్ట పరంగా చర్యలు తప్పవని,వాహనాలు జప్తు చేసి కోర్టు ముందు హాజరు పరుస్తామని పేర్కొన్నారు. ఎఫ్ఆర్ఓ టాస్క్ ఫోర్స్ తోపాటు బీట్ అధికారులు సజన్ లాల్ శ్యాంసుందర్ భీంజీ కలెందర్ ఆడే సంతోష్ లు బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి




**దస్తూరాబాద్, ఆగస్టు 22 (జనంసాక్షి):** గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పోలీసులు, ప్రజాప్రతినిధులు, సంఘాల ప్రతినిధులు శాంతి సమితి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో గణేశ్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని, ఎక్కడా వివాదాలు తలెత్తకుండా పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలు శబ్ద కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు, మద్యం సేవించి హంగామాలు చేయకూడదని స్పష్టంచేశారు. గణేశ్ విగ్రహాల నిమజ్జనం సమయానికి నిర్ణీత మార్గాలు పాటించాలని, భక్తులు పోలీసులు ఇచ్చిన మార్గదర్శకాలకు కట్టుబడి ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఆధ్యాత్మికత, సాంస్కృతిక విలువలతో కూడిన ఈ ఉత్సవాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించే వేదికగా ఉండాలని అధికారులు హితవు పలికారు.

## నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**భీమదేవరపల్లిఆగస్టు 22(జనంసాక్షి) :** భీమదేవరపల్లి మండలం ముల్కనూరు పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎం.రాజు ను శుక్రవారం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్,జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల రమేష్,అసెంబ్లీ కార్యదర్శి బోల్లంపల్లి రాజు,వల్లెపు మహేందర్,గుడి కందుల రాజు,అంబాల రాజుకుమార్,చిట్టెంపెల్లి స్వామి,పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడొద్దు

- ఎకరాకు రు.10 వేలు చెల్లిస్తాం
- ఎమ్మెల్సీ దండే విటల్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 22 (జనంసాక్షి) :** భారీ వర్షాల వల్ల వల్ల పంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడద్దని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండి విటల్ అన్నారు. శుక్రవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దేహగామ్ మండలంలోని గిరవెల్లి, కర్జి, హత్తిని, చిన్న తిమ్మాపూర్ , తదితర గ్రామాల్లో పంటలు దెబ్బతిన్న భూములను ఎమ్మె ల్సీ దండ విటల్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్సీ మాట్లాడుతూ రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉండి న్యాయం చేస్తుం దని భరోసా కల్పించారు. త్వరలోనే అధికారులు పంట నష్టం సర్వేలను పూర్తి చేసి ప్రభుత్వానికి పంపిస్తారని పేర్కొన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకురు. పదివేల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట మాజీ జడ్పీ చైర్మన్ గణపతి, కాంగ్రెస్ నాయకులు శ్రీ రామారావు, పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్



**టేకుమట్ల ఆగస్టు 22 (జనంసాక్షి) :** పల్లెలు మురిసేల పనుల జాతర ను ప్రారంభించిన ఎమ్మెల్యే కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని మందలోరిపల్లి గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ 20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరై గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం స్వచ్ఛభారత్ మిషన్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్టబోయే కొత్త పనులకు ఏకకాలంలో ప్రారంభం చేయడానికి పనుల జాతర 2025 కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించినట్లు తెలిపారు ఇందులో భాగంగానే గతంలో పూర్తయిన పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు కొత్త పనులకు భూమి పూజ కార్యక్రమం చేపట్టి అన్ని పనులను రానున్న సంవత్సరం మార్చి చివరి నాటికి పూర్తిచేయాలనె లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు శంకుస్థాపనలు ప్రారంభోత్సవ అవసరమైన గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలు అంగన్వాడి కేంద్రాలు ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్లు సిగ్రిగేషన్ షెడ్లు శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు పలావణం వనమహోత్సవం కింద ఈత తాటి పండ్ల తోటల పెంపకం చేపట్టే లబ్ధిదారులను గుర్తిస్తామని తెలిపారు ప్రభుత్వం తాజా నిర్ణయంతో పల్లెల్లో నూతన ప్రారంభించేందుకు వాటిని పూర్తి చేసేందుకు అధికారులు ప్రణాళికలు తయారు చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ రకాల అభివృద్ధి పనులకు పదనున్నాయని ఉపాధి హామీ కూలీలు స్వయం ఉపాధి పొందే వారికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 1075 పనులను పనుల జాతర కార్యక్రమం ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు ఇందుకోసం 3.93 కోట్ల అంచనా తయారు చేసినట్లు తెలిపారు అలాగే స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం స్వచ్ఛభారత మిషన్ గ్రామిన్ పనులు పల్లె ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి డి ఆర్ డి ఓ బాలకృష్ణ డిపిఓ శ్రీలత పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు ఎంపీడీవో అనిత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి మాజీ సర్పంచ్ కట్కూరి నరసింహారెడ్డి మాజీ ఎంపీటీసీ బిక్కినేని అనిత సంపత్ రావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

- అమీనాబాద్, పాపయ్య పేట గ్రామాల్లో పనుల ప్రారంభోత్సవం



**చెన్నారావుపేట, ఆగస్టు 22 (జనం సాక్షి):** పనుల జాతర కార్యక్రమాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మండలంలోని అమీనాబాద్, పాపయ్య పేట గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా నూతన గేదెల షెడ్ల పనులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో నల్ల శ్రీవాణి, ఏపీఓ అరుణ, ఈసీ కిషోర్ కుమార్, ఏపిఎం తిలక్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్, మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంతోనే

## ఉపాధి పనుల జాతర

అందగా నిలిచేందుకు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామ పంచాయితీలకు అంగన్వాడి భవనాలకు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వాహణ సగ్రిగేషన్ షెడ్ల కోసం ఉపాధి పనులు గుర్తించి కూలీలకు పనులు కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రేణుకాదేవి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయ శ్రీనివాస్, ఎంపీడీవో లెక్కల అరుంధతి, తాసిల్దార్ రాజేశ్వరరావు ఎం పి ఓ శ్రీధర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, ఎపిఓ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, కిరణ్ రెడ్డి, నరసింగరావు, రాజేశ్వరరావు దంజ నాయక్, రామారావు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మెడలు వంచి డిమాండ్లు సాధిస్తాం

ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే జీవోనూ ప్రస్తుతం నిలుపుదల చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజల కోసం ఏ ఎమ్మెల్యే చేయని విధంగా, సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు ప్రాణాలకు తెగించి దీక్ష చేయడం అభినందనీయమని వారు కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే దీక్ష విరమించాలని బిజెపి ఎమ్మెల్యేలు కోరారు. అలాగే స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిప్రాయాలు తెలుసుకొని వారు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు విరమించాలని కోరడంతో ఎమ్మెల్యేకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, ఆసిఫాబాద్ బిజెపి నాయకులు అరిగెల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయాలి

**చెన్నారావుపేట, ఆగస్టు 22(జనం సాక్షి):** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై దశలవారి పోరాటంలో భాగంగా నేడు 23 న హైదరాబాద్ లో జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు అంగోత్ భద్రయ్య, ప్రధాన కార్యదర్శి ఉమాశంకర్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. అనేక ఉపాధ్యాయ సంఘాలు ఐక్యతతో జూలై 23నుండి దశల వారిగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేదన్నారు.

## కళాకారుడు బల్లి సురేందర్‌కు సన్మానం



**కాళేశ్వరం, ఆగస్టు 23 (జనం సాక్షి) :** ప్రపంచ జానపద దినోత్సవం సంధర్బంగా ప్రముఖ సీనియర్ జానపద కళాకారుడు మరియు 2004 వ సంవత్సరంలో ఢిల్లీ మహాలందర్ స్టేడియంలో 254 బల్లులని తిని లింక్ ఆఫ్ ద రికార్డ్ కు ఎంపికై, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి,తన కళతో సినిమా ఇండస్ట్రీలో చోటు దక్కించుకొని జై బోలో తెలంగాణ సినిమాలో నటించి అనేక పాటలు పాడిన కళాకారుడు బల్లి సురేందర్ ను కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సాంస్కృతి, సాంప్రదాయాలను యావత్ ప్రపంచానికి జానపదాలు చాటుతున్నాయని అన్నారు. జన జీవన వైవిద్య విధానమే జానపధాలని పేర్కొన్నారు. స్థానిక జానపద కళాకారులను అందరూ ఆధరించి ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా కాంగ్రెస్ చైర్మన్ మరియు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్,కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు విస్లావత్ దేవన్ పాల్గొన్నారు.

## పోలీసులను అభినందించిన ఎస్పీ కిరణ్ ఖరే



**మహా ముత్తారం ఆగస్టు 22 (జనం సాక్షి) :** మహాముత్తారం మండలానికి చెందిన ఇద్దరు నిందితులకు. గురువారం హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష పడటంతో పాటు, కీలకమైన కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా పనిచేస్తున్న ( పి పి) ఎదులాపురం శ్రీనివాస్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐ నాగార్జునరావు, మహా ముత్తారం ఎస్సై మహేంద్ర కుమార్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ వెంకన్న, కోర్టు డ్యూటీ ఆఫీసర్ కానిస్టేబుల్ రమేష్ ను శుక్రవారం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ , మెమెంటోలు అందజేసి, ఘనంగా సన్మానించి అభినందించారు. మహా ముత్తారం మండల పరిధిలో మార్చి నెలలో మహబూబ్ పల్లి కి చెందిన అర్నేని నరేష్, అనే వ్యక్తి మహిళను అత్యాచార చేసిన కేసులో 10 సంవత్సరాల 6 నెలల జైలు శిక్ష , మరియు ఇదే నెలలో కనకనూరు గ్రామానికి చెందిన అట్టెం మల్లయ్య, అను వ్యక్తి మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో 20 సంవత్సరాల జైలు శిక్ష, మరియు 25వేల రూపాయల జరిమానా, అలాగే ఏప్రిల్ నెలలో బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితుడైన గొర్రవేణి అర్జున్ అను వ్యక్తికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 15 వేల రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ జిల్లాలో ఎవరు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, తప్పు చేస్తే చట్ట పరంగా శిక్ష నుంచి తప్పించుకోలేరని అన్నారు. క్షణికావేశంలో గాని మద్యం మత్తులో గాని నేరాలకు పాల్పడి, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. అలాగే పోలీసు అధికారులు భవిష్యత్తులో కేసుల నుంచి నిందితులు తప్పించుకోకుండా, సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు.

## రైతుల సౌకర్యవంతమే పొలం బాటలు



**బోథ్, ఆగస్టు 22(జనంసాక్షి) :** రైతుల సౌకర్యవంతమే పొలం బాటలు కార్యక్రమం చేపడుతుందని బోథ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంగయ్య,ఆత్మ చైర్మన్ రాజు యాదవ్ అన్నారు..శుక్రవారం మండలంలోని కనుగుట్ట గ్రామంలో 15 లక్షల నిధులతో చేపడుతున్న పనులను ఎంపిడిఓ రమేష్ తో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని తెలిపారు.

## ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలి

### డీసీపీ రాజమహేంద్ర నాయక్



**పాలకుర్తి, ఆగస్టు 22(జనంసాక్షి) :** పోలీసేస్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జనగాం డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను జనగాం డీసీపీ రాజమహేంద్ర నాయక్ సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, రిసెప్షన్, లాకప్, మేన్ బ్యారక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఆయన వెంట వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ జానకి రామ్ రెడ్డి, ఎస్సై దూలం పవన్కుమార్, లింగారెడ్డి, యూకూబ్ హుస్సేన్, సిబ్బంది రాజ్కుమార్, సోమిరెడ్డి, యాకయ్య, తదితరులు ఉన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు మాజీ మంత్రి దయాకర్‌రావు పరామర్శ



**పెద్దవంగర ఆగస్టు 22(జనం సాక్షి) :** బిఆర్ఎస్ ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు శుక్రవారం మండలంలో పోచంపల్లి, కన్యాయిగూడెం, చిట్యాల, కోరిపల్లి, పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఇటీవల మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. తరువాత వారి కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.వారి వెంట మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,పాకనాటి సునీల్ రెడ్డి, యాదగిరి రావు,శ్రీరామ్ సుధీర్, శ్రీరామ్ సంజయ్, చింతల భాస్కర్,ఎండీ ముజిబుద్దిన్ , ఆరుట్ల వెంకటరెడ్డి, అంజయ్య హరీష్, వెంకన్న,అనపురం రాజు, తదితరులు ఉన్నారు.